# క్రైమ్ మిర్రర్®

Voice of Anti Corruption

హైదరాబాద్
31-8-2026
వెల: రూ.5/-
పేజీలు: 10+10
సంపుటి:16
సంచిక: 158


PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD


# ఇక రచ్చే!

## సెప్టెంబర్ ఏడు నుంచి వర్షాకాల సమావేశాలు

### అస్త్ర శస్త్రాలతో విపక్షాలు సిద్ధం

### ఎదుర్కొనేందుకు ప్రభుత్వం సన్నద్ధం



**తెలంగాణ అసెంబ్లీ వర్షాకాల సమావేశాల ముహూర్తం ఖరారు అయింది. సెప్టెంబర్ 7న సమావేశాలు ప్రారంభం కానున్నాయి. ఈ మేరకు శాసనసభ కార్యదర్శి అధికారికంగా ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సమావేశాలకు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు అందరూ తప్పనిసరిగా హాజరుకావాలని స్పీకర్ గడ్డం ప్రసాద్ ఆదేశించారు.**

**క్రైమ్ మిర్రర్, తెలంగాణ బ్యూరో:** తెలంగాణ అసెంబ్లీ వర్షాకాల సమావేశాల ముహూర్తం ఖరారు అయింది. సెప్టెంబర్ 7న సమావేశాలు ప్రారంభం కానున్నాయి. ఈ మేరకు శాసనసభ కార్యదర్శి అధికారికంగా ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సమావేశాలకు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు అందరూ తప్పనిసరిగా హాజరుకావాలని స్పీకర్ గడ్డం ప్రసాద్ ఆదేశించారు. మరోవైపు ప్రతిపక్ష నాయకుడు కేసిఆర్ ఈ సమావేశాలకు హాజరుకావాలని సీఎం రేవంత్ రెడ్డి స్వయంగా సవాల్ విసిరారు. కానీ కెసిఆర్ నుంచి మాత్రం స్పందన లేదు. గులాబీ పార్టీ తరపున కేటీఆర్, హరీష్ రావు సభలో గట్టిగానే పోరాడుతున్నారు. ప్రభుత్వాన్ని ఎండగట్టేందుకు వ్యూహాలు రచిస్తున్నారు.

**సభలో గట్టిగానే..**

తెలంగాణ అసెంబ్లీ అంటే ఓ రేంజ్ లో ఉంటుంది. ఎందుకంటే తోటి తెలుగు రాష్ట్రం ఏపీ అసెంబ్లీకి వైసీపీ నేత జగన్ హాజరు కావడం లేదు. తనకు ప్రతిపక్ష హోదా ఇస్తేనే సభకు వస్తానంటూ ఆయన తేల్చి చెబుతున్నారు. అయితే తెలంగాణలో అందుకు విరుద్ధం. కెసిఆర్ ప్రతిపక్ష నాయకుడిగా ఉన్నారు. ఆయన మాత్రం సభకు హాజరు కావడం లేదు. కేటీఆర్ తో

మిగతా 2లో

# బిజెపికి ఛాన్స్.. కానీ!



**తెలంగాణలో బలం పుంజుకుంటున్న భారతీయ జనతా పార్టీ**

### అమాంతం పెరుగుతున్న గ్రాఫ్

### సరైన నాయకత్వం లేక ముందుకు వెళ్లలేక పోతున్న కాషాయ దళం

### హై కమాండ్ గుర్తిస్తే గొప్ప వరం

**క్రైమ్ మిర్రర్, తెలంగాణ బ్యూరో:**

**తెలంగాణ రాజకీయాలు ఆసక్తికరంగా మారుతున్నాయి. అధికార కాంగ్రెస్ గ్రాఫ్ పడిపోతోంది అని సంకేతాలు అందుతున్నాయి. అదే సమయంలో భారతీయ జనతా పార్టీ పుంజుకుంటుందని సర్వేలు అంచనా వేస్తున్నాయి. అయితే బిజెపికి ఇదో అద్భుతమైన అవకాశం.**

గత పార్లమెంట్ ఎన్నికల్లో ఎనిమిది లోక్సభ స్థానాలు గెలుచుకుని 35 శాతానికి

మిగతా 6లో

## కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి హామీ ఇచ్చింది వాస్తవమేనన్న టీపీసీసీ చీఫ్



- రాజకీయ సమీకరణాల వల్లే పదవి ఇవ్వడంలో ఆలస్యం జరిగిందని వెల్లడి
- సెప్టెంబర్ నాటికి పార్టీలోని అన్ని సమస్యలు పరిష్కారమవుతాయని ధీమా
- అసంతృప్తులు, నామినేటెడ్ పదవుల భర్తీపై వచ్చే నెలలో స్పష్టత
- కాంగ్రెస్ ఒక మహాసముద్రమని, అభిప్రాయాలు చెప్పే స్వేచ్ఛ ఉంటుందని వ్యాఖ్య

# కాంగ్రెస్ స్వయంకృతాపరాధం!

### తెలంగాణలో గ్రాఫ్ తగ్గడానికి హై కమాండ్ తీరే కారణం

### రేవంత్ కు స్వేచ్ఛ ఇవ్వని వైనం

### అసంతృప్త స్వరాలకు కట్టడి చేయడంలో వైఫల్యం



**క్రైమ్ మిర్రర్, తెలంగాణ బ్యూరో**

తెలంగాణలో కాంగ్రెస్ గ్రాఫ్ పడిపోతుంది అనే అంచనాలు వెలువడుతున్నాయి. కానీ ఉన్నట్టుండి అది జరుగుతోంది. తెర వెనుక ఏదో జరుగుతోందన్న అనుమానం వ్యక్తం అవుతుంది. మొన్నటి వరకు పదిలమైన స్థానంలోనే ఉంది కాంగ్రెస్. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో అధికారంలోకి వచ్చింది. 2024 సార్వత్రిక ఎన్నికల్లో గౌరవప్రదమైన ఎంపీ స్థానాలను గెలుచుకుంది. తరువాత ఉప ఎన్నికల్లో సత్తా చాటింది.

మిగతా 2లో



# తమిళనాడు గవర్నర్‌గా కిరణ్ కుమార్ రెడ్డి!

### కేంద్రం అనూహ్య ఎంపిక

### ఉమ్మడి ఏపీకి చివరి ముఖ్యమంత్రిగా నల్లారి

### మొన్నటి ఎన్నికల్లో రాజంపేట నుంచి పోటీ చేసి ఓటమి

**క్రైమ్ మిర్రర్, ఏపీ బ్యూరో:** దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల గవర్నర్ల నియామకంపై కేంద్ర ప్రభుత్వం దృష్టి పెట్టింది. పలు రాష్ట్రాలకు చెందిన గవర్నర్లు పదవీకాలం పూర్తి కానుంది. వారి స్థానంలో

మిగతా 6లో

# బొత్సకు చెక్!

### విశాఖలో వైవి సుబ్బారెడ్డి ఎంట్రీ

### ఘన స్వాగతం పలికిన వైసీపీ నేతలు

### బొత్స ఫ్యామిలీ పార్టీ మారుతుందన్న ప్రచారం నేపథ్యంలో ప్రత్యామ్నాయం సిద్ధం



**క్రైమ్ మిర్రర్, ఏపీ బ్యూరో:** ఏపీ రాజకీయాల్లో కీలక పరిణామం. బొత్స సత్యనారాయణ పార్టీ మారుతారన్న ప్రచారం నడుస్తోంది. ఆయన జనసేనలో చేరుతారని పొలిటికల్ గా టాక్ నడుస్తోంది. ఈ ప్రచారాన్ని బొత్స ఖండించడం లేదు. మరోవైపు వైసీపీలో జగన్ చుట్టూ ఉన్న కోటరి విషయంలో విజయసాయి రెడ్డి సంచలన ఆరోపణలు చేశారు. అందులో త్వరలో పార్టీ మారబోతున్న మాజీ మంత్రి అంటూ బొత్స గురించి పరోక్ష ప్రస్తావన తీసుకొచ్చారు.

మిగతా 2లో

# కిషన్ రెడ్డికి పదోన్నతి!

### బిజెపి పార్లమెంటరీ బోర్డులోకి ఛాన్స్

### పార్టీలో అత్యంత ప్రాధాన్యం ఉన్న కమిటీ అది

### తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలే లక్ష్యంగా నియామకం



**క్రైమ్ మిర్రర్, తెలంగాణ బ్యూరో:** తెలంగాణ బిజెపి పై ప్రత్యేకంగా ఫోకస్ పెట్టింది హై కమాండ్.. 2028 అసెంబ్లీ ఎన్నికలను టార్గెట్ చేసుకొని అడుగులు వేస్తోంది. తెలంగాణలో బిజెపి బలం పుంజుకుంటుందన్న సంకేతాలు వస్తున్న నేపథ్యంలో పట్టు బిగించాలని చూస్తోంది. అందుకే కేంద్రమంత్రి వర్గంతో పాటు బిజెపి కేంద్ర కమిటీలో సైతం తెలంగాణ నేతలకు చోటు కల్పించాలని చూస్తోంది. అందులో భాగంగా సికింద్రాబాద్ ఎంపీ, కేంద్రమంత్రి కిషన్ రెడ్డిని పార్లమెంటరీ బోర్డులోకి తీసుకునేందుకు సూత్రప్రాయంగా ఒక నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది.

మిగతా 2లో

# వెలిగొండ ప్రాజెక్టు ట్రయల్ విజయవంతం..

- హెడ్ రెగ్యులేటర్‌కు చేరుకున్న కృష్ణా జలాలు
- సంతృప్తికరంగా ముగిసిన వెలిగొండ ప్రాజెక్టు ట్రయల్ రన్
- కొల్లం వాగు వద్ద గేట్లు ఎత్తి సొరంగంలోకి కృష్ణా జలాల విడుదల
- రేపు ప్రాజెక్టును జాతికి అంకితం చేయనున్న సీఎం చంద్రబాబు
- ప్రకాశం, నెల్లూరు, కడప జిల్లాల కరవు ప్రాంతాలకు తీరనున్న నీటి కష్టాలు



మిగతా 6లో



# పుంగనూరుపై టిడిపి ఫోకస్!

### పెద్దిరెడ్డి పై బలమైన ప్రత్యర్థి

### నియోజకవర్గ ఇన్చార్జిగా మధుసూదన్ నాయుడు నియామకం






# కిషన్ రెడ్డికి పదోన్నతి!

(మొదటి పేజీ తరువాయి)



అదే జరిగితే తెలంగాణకు మరింత ప్రాధాన్యం ఇచ్చినట్టే. బిజెపిలో అత్యంత ప్రధానమైన కార్యవర్గం పార్లమెంటరీ బోర్డ్.

**నలుగురు కేంద్ర మంత్రులతో..**

ప్రస్తుతం తెలంగాణలో ఇద్దరు కేంద్ర మంత్రులు ఉన్నారు. కిషన్ రెడ్డి తో పాటు బండి సంజయ్ కేంద్ర మంత్రులు గా కొనసాగుతున్నారు. అయితే క్యాబినెట్ విస్తరణలో మహిళా ఎంపీ డీకే అరుణకు తప్పకుండా చాన్స్ ఉంటుందన్న ప్రచారం నడుస్తోంది. మరోవైపు సీనియర్ నేత, ఎంపీ బండి సంజయ్ను సైతం క్యాబినెట్లోకి తీసుకుంటారని టాక్ నడుస్తోంది. అదే జరిగితే తెలంగాణలో నలుగురు కేంద్ర మంత్రులు ఉండనున్నారు. నలుగురు కేంద్ర మంత్రులతో పాటు నలుగురు ఎంపీలు, 8 మంది ఎమ్మెల్యేలు, రాజ్యసభ సభ్యులతో తెలంగాణలో దూకుడు పెంచాలని చూస్తోంది బిజెపి. బిజెపి గ్రాఫ్ పెరిగింది అన్న సర్వేల అంచనాల నేపథ్యంలోనే హై కమాండ్ ఈ కీలక నిర్ణయాలు తీసుకుంటూ వస్తోంది.

**సుదీర్ఘ నేపథ్యం..**

తెలంగాణకు చెందిన కిషన్ రెడ్డి సీనియర్ నాయకుడు. విద్యార్థి రాజకీయాల నుంచి బిజెపిలో ఆయన పని చేశారు. ఏబీవీపీ నుంచి యువమోర్చా దాకా.. అక్కడినుంచి బిజెపిలో అంచలంచలుగా ఎదుగుతూ రాష్ట్ర అధ్యక్షుడిగా ఉమ్మడి ఏపీలోనే సేవలందించారు. అంబర్ పేట నుంచి మూడుసార్లు గెలిచారు. శాసనసభాపక్ష నాయకుడిగా కూడా వ్యవహరించారు. రెండుసార్లు సికింద్రాబాద్ నుంచి ఎంపీగా గెలుస్తూ వస్తున్నారు. గత ఏడేళ్ల నుంచి ఆయన కేంద్రమంత్రిగా ఉన్నారు. సుదీర్ఘ రాజకీయ నేపథ్యమున్న కిషన్ రెడ్డిని పార్లమెంటరీ బోర్డులోకి తీసుకుంటే.. కచ్చితంగా తెలంగాణకు లాభం చేకూర్చినట్టే. సరైన నాయకత్వం లేక సతమతమవుతున్న బిజెపికి ఇది సరైన నిర్ణయమే. ఎందుకంటే ఎన్నికల వ్యవహారాల్లో పార్లమెంటరీ బోర్డు కీలకం. రాష్ట్ర బిజెపిలో చాలామంది నేతల దూకుడు స్వభావంతో పార్టీకి ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఈ తరుణంలో పార్లమెంటరీ బోర్డులోకి కిషన్ రెడ్డి వెళితే బిజెపిలో క్రమశిక్షణ పెరిగే అవకాశం ఉంది. నేతలు భయంతో పనిచేసే అవకాశం కనిపిస్తోంది.

# తమిళనాడు గవర్నర్‌గా కిరణ్ కుమార్ రెడ్డి!



కొత్త వారి ఎంపిక అనివార్యంగా మారింది. అందులో భాగంగా దేశ వ్యాప్తంగా బిజెపిలో సీనియర్ నేతలకు గవర్నర్లుగా అవకాశం కల్పించాలని పెద్దలు భావిస్తున్నారు. ముఖ్యంగా ముఖ్యమంత్రి పదవులతో పాటు కీలక పదవులు చేపట్టి ప్రస్తుతం మాజీలుగా ఉన్న వారికి ప్రాధాన్యం ఇవ్వనున్నారు. అందులో భాగంగా ఏపీకి చెందిన మాజీ ముఖ్యమంత్రి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డికి గవర్నర్గా అవకాశము ఇస్తారని పెద్ద ఎత్తున ప్రచారం నడుస్తోంది. ఆయన తమిళనాడు గవర్నర్గా నియమితులవుతారని సోషల్ మీడియా వేదికగా పెద్ద ఎత్తున ప్రచారం సాగుతోంది. ఇప్పటికే తెలుగుదేశం పార్టీకి చెందిన అశోక్ గజపతిరాజుకు గవర్నర్గా అవకాశం కల్పించిన సంగతి తెలిసిందే. ఆయన ప్రస్తుతం గోవా గవర్నర్గా నియమితులయ్యారు. ఇప్పుడు కిరణ్ కుమార్ రెడ్డికి అవకాశం ఇవ్వాలని కేంద్రం భావిస్తున్నట్లు తెలుస్తోంది.

**సుదీర్ఘకాలం రాజకీయాల్లో..**

చిత్తూరు జిల్లా రాజకీయాల్లో తనకంటూ ముద్ర చాటుకుంది నల్లారి కుటుంబం. కిరణ్ కుమార్ రెడ్డి 1989 నుంచి రాజకీయాల్లో ఉన్నారు. పలుమార్లు ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. ప్రభుత్వ విప్ గా కూడా వ్యవహరించారు. 2009లో అసెంబ్లీ స్పీకర్ అయ్యారు. ముఖ్యమంత్రిగా ఉన్న రాజశేఖర్ రెడ్డి అకాల మరణంతో రోశయ్య ఆ పదవి చేపట్టారు. కానీ తర్వాత హై కమాండ్ కిరణ్ కుమార్ రెడ్డికి అవకాశం కల్పించింది. ఉమ్మడి రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా కిరణ్ కుమార్ రెడ్డి వ్యవహరించారు. అభివృద్ధితోపాటు పాలనలోనూ తన మార్కు చూపించారు. కానీ రాష్ట్ర విభజనతో కాంగ్రెస్ పార్టీకి ఇబ్బందులు ఎదురయ్యాయి. దీంతో కిరణ్ కుమార్ రెడ్డి సమైక్యాంధ్ర పార్టీని ఏర్పాటు చేశారు. కానీ అది వర్క్ అవుట్ కాకపోయేసరికి తిరిగి కాంగ్రెస్ గూటికి చేరారు. కానీ ఎక్కువ రోజులు ఉండలేక బిజెపిలో చేరారు.

**చివరకు బిజెపిలో..**

గత కొంతకాలంగా బిజెపిలో కొనసాగుతూ వచ్చారు కిరణ్ కుమార్ రెడ్డి. మొన్నటి సార్వత్రిక ఎన్నికల్లో రాజంపేట పార్లమెంటు నియోజకవర్గం నుంచి బిజెపి అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయారు. అయితే కిరణ్ కుమార్ రెడ్డి ని రాజ్యసభ సభ్యుడిగా ఎంపిక చేసి కేంద్ర మంత్రివర్గంలోకి తీసుకుంటారని ప్రచారం నడిచింది. కానీ ఇప్పుడు గవర్నర్ పదవికి ఆయన పేరు వినిపిస్తోంది. స్పీకర్ తో పాటు ముఖ్యమంత్రిగా వ్యవహరించడంతో రాజ్యాంగబద్ధ అంశాలపై ఆయనకు అవగాహన ఎక్కువగా ఉంటుంది. అందుకే ఆయనను గవర్నర్గా ఎంపిక చేసినట్లు తెలుస్తోంది. ఈ విషయంలో కూటమి పార్టీల నుంచి ఎటువంటి అభ్యంతరాలు లేవు. ఎందుకంటే ఆయన సోదరుడు కిషోర్ కుమార్ రెడ్డి టిడిపి ఎమ్మెల్యేగా ఉన్నారు. త్వరలో గవర్నర్గా ఆయన తమిళనాడు వెళ్లనున్నట్లు తెలుస్తోంది. చూడాలి మరి ఏం జరుగుతుందో.

# ఇక రచ్చ!





(మొదటి పేజీ తరువాయి)

పాటు హరీష్ రావు మాత్రం హాజరవుతూ ప్రభుత్వాన్ని గట్టిగానే నిలదీస్తున్నారు. గులాబీ పార్టీ ఎమ్మెల్యేలతో పాటు ప్రజాప్రతినిధులు ప్రజా సమస్యలపై ప్రస్తావన తీసుకొస్తున్నారు. అయితే ఈసారి అసెంబ్లీ వేదికగా ప్రధానంగా ప్రజా సమస్యలు, గ్యారెంటీల అమలుపై గట్టిగానే ఫైట్ నేలకు నే అవకాశం ఉంది. ముఖ్యంగా దివ్యాంగులు, వృద్ధుల పెన్షన్ల పెంపు, బకాయిల చెల్లింపు, నిరుద్యోగులకు జాబ్ క్యాలెండర్, రైతు భరోసా నిధులు, 24 గంటల విద్యుత్ సరఫరా వంటి అంశాలపై ప్రభుత్వాన్ని నిలదీసేందుకు గులాబీ పార్టీ సిద్ధమవుతోంది. దీనికి తోడు వివాదాస్పదంగా మారిన 22 ఏ భూముల వ్యవహారం, భూ సేకరణ అంశాలను సభలో అస్త్రాలుగా మలుచుకునేందుకు విపక్షాలు కసరత్తు చేస్తున్నాయి.

**పక్కా వ్యూహంతో కాంగ్రెస్..**

మరోవైపు కాంగ్రెస్ ప్రభుత్వం కూడా పక్కా వ్యూహంతో అడుగులు వేస్తోంది. ప్రతిపక్షాల విమర్శలను సమర్థవంతంగా తిప్పికొట్టేందుకు సిద్ధపడుతోంది. గత పదివేల గులాబీ పార్టీ పాలనలోని లోపాలు, కృష్ణా గోదావరి జలాల వివాదాలు, భూ కేటాయింపులపై ప్రతిపక్షాన్ని కౌంటర్ చేసేందుకు.. మంత్రులు సమాధానాలతో సిద్ధంగా ఉన్నారు. అన్నింటికీ మించి చట్టసభల్లో యువతకు ప్రాతినిధ్యం పెంచేందుకు వీలుగా.. అసెంబ్లీ, లోక్సభ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల కనీస వయసును 25 ఏళ్ల నుంచి 21 ఏళ్లకు తగ్గించాలని కేంద్రాన్ని కోరుతూ.. సీఎం రేవంత్ రెడ్డి సభలో ఒక చారిత్రాత్మక తీర్మానాన్ని ప్రవేశపెట్టే అవకాశాలు కనిపిస్తున్నాయి. కాగా సభ ప్రారంభం రోజు బిజినెస్ అడ్వైజరీ కమిటీ సమావేశంలో అసెంబ్లీ సమావేశాల నిర్వహణ ఎన్ని రోజులు నిర్వహించాలనే దానిపై ఒక స్పష్టత రానుంది.

## కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి హామీ ఇచ్చింది వాస్తవమేనన్న టీపీసీసీ చీఫ్



తెలంగాణ కాంగ్రెస్‌లో నెలకొన్న అంతర్గత పరిణామాలపై టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ కీలక వ్యాఖ్యలు చేశారు. మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి ఇస్తామని హామీ ఇచ్చింది నిజమేనని ఆయన అంగీకరించారు. అదే సమయంలో, పార్టీలో నెలకొన్న చిన్న చిన్న అసంతృప్తులు, నామినేటెడ్ పదవుల భర్తీ వంటి అంశాలన్నీ సెప్టెంబర్ నాటికి కొలిక్కి వస్తాయని స్పష్టం చేశారు. పార్టీలోని నాయకుల అసంతృప్తిపై మహేశ్ గౌడ్ మాట్లాడుతూ.. "కాంగ్రెస్ పార్టీ ఒక మహాసముద్రం లాంటిది. ఇక్కడ నాయకులకు తమ అభిప్రాయాలను స్వేచ్ఛగా వ్యక్తం చేసే అవకాశం ఉంటుంది. అయితే, అదే సమయంలో పార్టీ క్రమశిక్షణ కూడా అంతే ముఖ్యం" అని పేర్కొన్నారు. కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి ఇస్తామని హామీ ఇచ్చామని, అయితే కొన్ని రాజకీయ సమీకరణాల కారణంగా ఆలస్యం జరిగిందని వివరించారు. రాజకీయాల్లో ఉన్నప్పుడు ఓపిక చాలా అవసరమని ఆయన సూచించారు. మంత్రులు కొండా సురేఖ, చిన్నారెడ్డి వంటి నేతల విషయంలో నెలకొన్న వివాదాలపై అడిగినప్పుడు, ఆ అంశాలను పార్టీ అధిష్ఠానం చూసుకుంటోందని మహేశ్ గౌడ్ తెలిపారు. పార్టీలో ఏవైనా భేదాభిప్రాయాలు ఉంటే వాటిని కూర్చొని మాట్లాడుకుని పరిష్కరించుకుంటామని, సమన్వయంతో ముందుకు సాగుతామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. సెప్టెంబర్ నెలలో పార్టీలోని సమస్యలన్నీ పూర్తిగా పరిష్కారమవుతాయని, నాయకుల అసంతృప్తి తొలగిపోతుందని, నామినేటెడ్ పదవుల భర్తీ కూడా పూర్తవుతుందని ఆయన స్పష్టం చేశారు. మహేశ్ గౌడ్ చేసిన ఈ వ్యాఖ్యలతో తెలంగాణ రాజకీయాల్లో మరోసారి మంత్రివర్గ విస్తరణపై చర్చ ఊపందుకుంది. సెప్టెంబర్‌లో జరగబోయే కేబినెట్ విస్తరణలో రాజగోపాల్ రెడ్డికి బెర్త్ ఖాయమనే ఊహాగానాలు బలపడ్డాయి.



# కాంగ్రెస్ స్వయంకృతాపరాధం!

స్థానిక సంస్థల ఎన్నికల్లో సైతం విజయం సాధించింది. ఇలా విజయ పరంపర కొనసాగిస్తూ వస్తున్న కాంగ్రెస్ పార్టీ గ్రాఫ్ పడిపోవడానికి కారణం ఎవరు అంటే ముమ్మాటికి కాంగ్రెస్ అధిష్టానమే.

**అద్భుత విజయం కానీ..**

పదేళ్ల గులాబీ పార్టీ పాలనపై దూకుడుగా వ్యవహరించి కాంగ్రెస్ పార్టీకి విజయం అందించారు రేవంత్ రెడ్డి. అందుకే హై కమాండ్ ఆయన సేవలను గుర్తించి అధికార పగ్గాలను అప్పగించింది. అయితే ఆయనకు భరోసాగా నిలవాల్సిన ఢిల్లీ పెద్దలు.. ఆయనను నియంత్రించేందుకు చూస్తుండడం కారణంగానే పార్టీ గ్రాఫ్ ను దెబ్బతీస్తోంది అనేది బహిరంగ రహస్యం. ప్రాంతీయ స్థాయిలో తిరుగులేని నాయకత్వాన్ని నిర్మించుకోవడంలో ఢిల్లీ కాంగ్రెస్ వైఫల్యం స్పష్టంగా కనిపిస్తోంది. గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో వైయస్ రాజశేఖర్ రెడ్డి కి పూర్తి స్వేచ్ఛ ఇవ్వడం వల్లే రెండోసారి కూడా కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. కానీ ఆ తరువాత జగన్మోహన్ రెడ్డి వ్యవహారంలో ఎదురైన అనుభవాలు, ప్రాంతీయ నాయకుడు మితిమీరిన బలం పుంజుకుంటాడని అనవసర భయాలు కాంగ్రెస్ హై కమాండ్ ను వెంటాడాయి. దాని మూల్యం ఏపీలో చెల్లించుకుంది ఆ పార్టీ. కానీ ఇప్పుడు రేవంత్ రెడ్డిని ఒక బలమైన ప్రాంతీయ నాయకుడిగా ఎదగనివ్వకుండా కాంగ్రెస్ కంట్రోల్ చేస్తూనే ఉంది. రేవంత్ ఎంత బలంగా ఉంటే తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అంతస్థిరంగా ఉంటుందన్న ప్రాథమిక సూత్రాన్ని హైకమాండ్ గుర్తించడం లేదు.

**చర్యలు లేకపోవడంతో..**

రేవంత్ నాయకత్వాన్ని మరింత ముందుకు తీసుకెళ్లడంలో హైకమాండ్ ఫెయిల్ అయింది. అందుకే ఆ పార్టీలో అసంతృప్త స్వరాలు మితిమీరుతున్నాయి. ఒక కొండా సురేఖ, ఒక చిన్నారెడ్డి, కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి వంటి సొంత పార్టీ నేతలే బహిరంగంగా ముఖ్యమంత్రి వర్గానికి వ్యతిరేకంగా వ్యాఖ్యలు చేస్తుంటే హై కమాండ్ కట్టడి చేయడం లేదు. చివరకు క్రమశిక్షణ చర్యలను సైతం హోల్డ్ లో పెడుతుంటే మిగతా నేతలకు భయం ఎలా వచ్చేది. ముఖ్యమంత్రి అంటే భయం లేనట్టుగా మిగతా నేతలు వ్యవహరించే అవసరం ఉంది. ఇది కచ్చితంగా తెలంగాణలో కాంగ్రెస్ పార్టీకి నష్టమే. క్షేత్రస్థాయిలో పార్టీలో కష్టపడే శ్రేణులు గందరగోళంలో పడుతుంటే.. అధికార పార్టీలో అసమ్మతిని అనుకూలంగా మార్చుకునేందుకు భారత రాష్ట్ర సమితి, భారతీయ జనతా పార్టీ నిత్యం కాచుకుని కూర్చున్నాయి. ఇక తేల్చుకోవాల్సింది కాంగ్రెస్ హై కమాండ్ మాత్రమే.

# బొత్సకు చెక్!



ఈ అనుమానాలన్నీ ఒకవైపు ఉండగా ఉత్తరాంధ్రలో జగన్ బాబాయి వైవి సుబ్బారెడ్డి సడన్ ఎంట్రీ ఇప్పుడు చర్చకు దారితీస్తోంది. ఇప్పటివరకు బొత్స విశాఖ స్థానిక సంస్థల ఎమ్మెల్సీగా ఉంటూ ఉత్తరాంధ్ర వ్యవహారాలను చూసేవారు. కానీ ఇప్పుడు వైవి సుబ్బారెడ్డిని మళ్లీ విశాఖ బరిలో జగన్ రంగంలోకి దించినట్లు తెలుస్తోంది. వై వి సుబ్బారెడ్డి విశాఖలో ఎంట్రీ ఇచ్చి పార్టీ నేతలతో సమావేశం కావడం ప్రాధాన్యత సంతరించుకుంది.

**ఎన్నో అవకాశాలు కల్పించినా..**

మొన్నటి ఎన్నికల్లో బొత్స సత్యనారాయణ భార్య ఝాన్సీ లక్ష్మి విశాఖ పార్లమెంట్ స్థానం నుంచి వైసీపీ అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయారు. మరోవైపు విజయనగరం జిల్లా వ్యాప్తంగా బొత్స కుటుంబం రంగంలోకి దిగింది. అంతా ఓడిపోయిన క్రమంలో.. బొత్సను అనూహ్యంగా విశాఖ స్థానిక సంస్థల ఎమ్మెల్సీగా అవకాశం ఇచ్చారు. ఎమ్మెల్సీగా గెలిచిన ఆయనకు శాసనమండలిలో ప్రతిపక్ష హోదా కల్పించారు. అయితే విజయనగరం జిల్లాతో పాటు ఉత్తరాంధ్రలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పరిస్థితి మారుతోంది. పుంజుకున్న దాఖలాలు కూడా కనిపించడం లేదు. ఈ పరిస్థితుల్లో బొత్స తన పిల్లల రాజకీయ భవిష్యత్తు కోసం వేగంగా ఆలోచన చేస్తున్నారని.. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి గుడ్ బై చెప్పి జనసేన లో చేరబోతున్నారన్న ప్రచారం జోరుగా సాగుతోంది. ఇటువంటి క్రమంలో వైవి సుబ్బారెడ్డి ఎంట్రీ ఇవ్వడం ప్రాధాన్యత సంతరించుకుంది.

**అంతా బొత్స తానై..**

2019లో వైయస్సార్ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఉత్తరాంధ్ర పార్టీ సమన్వయకర్తగా విజయసాయిరెడ్డి ఉండేవారు. అయితే ఆ క్రమంలో ఆయనను పొమ్మన లేక పొగ పెట్టారు. అప్పట్లో వైవి సుబ్బారెడ్డి ఉత్తరాంధ్ర సమన్వయకర్తగా నియమితులయ్యారు. ప్రస్తుతం కన్నబాబు ఉత్తరాంధ్ర సమన్వయకర్తగా ఉన్నా.. మొత్తం పార్టీ వ్యవహారాలను బొత్స చూస్తున్నారు. బొత్స సూచనతోనే భీమిలి అసెంబ్లీ నియోజకవర్గం ఆయన మేనల్లుడు మజ్జి శ్రీనివాసరావుకు బాధ్యతలు కట్టబెట్టారు జగన్. అయితే వైసీపీలో ఎంతో ప్రాధాన్యం దక్కుతోంది. కానీ లోలోపల పిల్లల రాజకీయ భవిష్యత్తు విషయంలో భయం వెంటాడుతోంది. విజయనగరం జిల్లా పరిషత్ చైర్ పర్సన్ గా తన కుమార్తె డాక్టర్ అనూషకు అవకాశం ఇస్తే కుటుంబంతో సహా జనసేనలో చేరేందుకు బొత్స సిద్ధపడినట్లు తెలుస్తోంది.

**ప్రత్యామ్నాయం సిద్ధం..**

బొత్స సత్యనారాయణ తన పార్టీ మార్పు పై ఎటువంటి ప్రకటన చేయకపోవడంతో.. జగన్ ప్రత్యామ్నాయంగా వైవి సుబ్బారెడ్డిని అక్కడ సిద్ధం చేసినట్లు తెలుస్తోంది. విశాఖకు రీఎంట్రీ ఇచ్చిన వైవి సుబ్బారెడ్డి కి స్థానిక నాయకత్వం నుంచి ఘనస్వాగతం లభించింది. సుబ్బారెడ్డి విశాఖలో పర్యటించగా పలువురు నేతలు ఆయనను ప్రత్యేకంగా కలిశారు. మరోవైపు ఇటీవల పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటున్న మాజీ ఎంపీ ఎంవీబీ సత్యనారాయణ ప్రత్యక్షమై వై వి సుబ్బారెడ్డిని కలవడం ప్రాధాన్యత సంతరించుకుంది. బొత్స సత్యనారాయణ మాత్రం ఇంతవరకు హాజరు కాలేదు. దీంతో బొత్స పెట్టేందుకే వై వి సుబ్బారెడ్డిని రంగంలోకి దించారన్న ప్రచారం పతాక స్థాయిలో జరుగుతోంది. చూడాలి చివరకు ఏం జరుగుతుందో..



## వెలిగొండ ప్రాజెక్టు ట్రయల్ విజయవంతం..

ప్రకాశం జిల్లాతో పాటు పలు జిల్లాల దశాబ్దాల సాగు, తాగునీటి కలను సాకారం చేసే పూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టులో కీలక ఘట్టం ఆవిష్కృతమైంది. ప్రాజెక్టు మొదటి దశకు సంబంధించి అధికారులు ఆదివారం నిర్వహించిన ట్రయల్ రన్ విజయవంతమైంది. సోమవారం ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ ప్రాజెక్టును అధికారికంగా ప్రారంభించి జాతికి అంకితం చేయనున్నారు. ఈ చారిత్రాత్మక ఘట్టంతో కరవు సీమలో ఆనందం వెల్లివిరుస్తోంది. ఆదివారం ఉదయం అధికారులు కొల్లం వాగు వద్ద ప్రాజెక్టు గేట్లను ఎత్తి సొరంగ మార్గంలోకి కృష్ణా జలాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా గేట్ల పనితీరు, సొరంగంలో నీటి ప్రవాహ వేగాన్ని, నీటి తరలింపు ప్రక్రియను క్షుణ్ణంగా పర్యవేక్షించారు. సొరంగంలో పరుగులు తీసిన కృష్ణా జలాలు గంటవానిపల్లి క్రాస్ హెడ్ రెగ్యులేటర్‌కు చేరుకున్నాయి. ముందుజాగ్రత్త చర్యగా రెగ్యులేటర్ వద్ద సైరన్ మోగించి సమీప ప్రజలను అప్రమత్తం చేశారు. ట్రయల్ రన్ విజయవంతం కావడంతో అధికారులు, స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. శ్రీశైలం జలాశయం ముందు భాగం నుంచి సుమారు 43.5 టీఎంసీల కృష్ణా వరద జలాలను తరలించి, నల్లమల సాగర్‌లో నిల్వ చేయడం ఈ ప్రాజెక్టు ప్రధాన ఉద్దేశం. దీని ద్వారా ప్రకాశం, నెల్లూరు, కడప జిల్లాల్లోని కరువు పీడిత, ఫ్లోరైడ్ ప్రభావిత ప్రాంతాలకు సాగు, తాగునీరు అందించనున్నారు. ముఖ్యంగా మార్కాపురం వంటి పశ్చిమ ప్రకాశం ప్రాంత ప్రజల నీటి కష్టాలకు ఈ ప్రాజెక్టుతో శాశ్వత పరిష్కారం లభించనుంది.

# డ్రగ్స్‌పై పోరాటానికి కల్వకుర్తిలో కదిలిన యువత

## "2K RUN -- SAY NO TO DRUGS కార్యక్రమం విజయవంతం



**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి:** డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణమే లక్ష్యంగా యువతలో చైతన్యం తీసుకురావడంతో పాటు మత్తు పదార్థాల వినియోగానికి వ్యతిరేకంగా అవగాహన కల్పించేందుకు నాగర్ కర్నూలు జిల్లా అథ్లెటిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కల్వకుర్తి పట్టణంలో నిర్వహించిన "2ఖ =ఖచీ -- ూూ్ చీూ ూ ఱ=ఖ+ూ" కార్యక్రమం ఉత్సాహభరితంగా జరిగింది. డ్రగ్స్‌కు దూరంగా ఉండాలని, ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అలవర్చుకోవాలని, యువత క్రీడల వైపు అడుగులు వేయాలనే సందేశంతో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి కల్వకుర్తి మున్సిపల్ చైర్ పర్సన్ ఆనంద్ కుమార్ కౌన్సిలర్లు, క్రీడాకారులు, యువత, వివిధ వర్గాల ప్రజలు ఉత్సాహంగా తరలివచ్చారు. డ్రగ్స్ వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కల్పిస్తూ "సే నో టు డ్రగ్స్" అంటూ నినాదాలు చేశారు. కల్వకుర్తి పట్టణంలోని హైదరాబాద్ చౌరస్తా నుంచి 2కే రన్ ప్రారంభమై ఎంపీడీవో కార్యాలయం వరకు కొనసాగింది. అనంతరం తిరిగి హైదరాబాద్ చౌరస్తా వద్ద రన్ ముగిసింది. ఎమ్మెల్యే తో పాటు పలువురు నాయకులు జండా ఊపి పరుగును ప్రారంభించారు. ఈ సందర్భంగా యువత ఉత్సాహంగా పరుగులు తీస్తూ డ్రగ్స్ వ్యతిరేక సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మత్తు పదార్థాల వినియోగం ముఖ్యంగా యువత భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం చూపుతుందని అన్నారు. డ్రగ్స్‌కు బానిసై ఎంతోమంది తమ ఆరోగ్యం, కుటుంబం, భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని పేర్కొన్నారు. యువత మత్తు పదార్థాలకు ఆకర్షితులు కాకుండా క్రీడలు, విద్య, ఉపాధి, సృజనాత్మక కార్యక్రమాలపై దృష్టి సారించాలని సూచించారు. క్రీడలు యువతలో క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, ఆరోగ్యకరమైన ఆలోచనా విధానాన్ని పెంపొందిస్తా యని తెలిపారు. ప్రతి యువకుడు డ్రగ్స్‌కు దూరంగా ఉండి క్రీడల వైపు అడుగులు వేస్తే ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని అన్నారు. డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణం కోసం నిర్వహించిన ఈ కార్యక్రమానికి సహకరించిన పాత్రికేయ మిత్రులకు నాగర్ కర్నూలు జిల్లా అథ్లెటిక్ అసోసియేషన్ ప్రతినిధులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లేందుకు అందించిన సహకారం అభినందనీయమని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా యువతను క్రీడల వైపు ప్రోత్సహిస్తూ, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండేలా మరిన్ని అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని నిర్వాహకులు తెలిపారు. "డ్రగ్స్‌కు దూరంగా.. క్రీడలకు చేరువగా" అనే సందేశాన్ని ప్రతి ఒక్కరూ ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు.



## వాసన్ ఐ కేర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో నేత్రదానంపై అవగాహన కార్యక్రమం

### ముఖ్యఅతిథి ఖమ్మం నగర మాజీ మేయర్ పూనుకొల్లు నీరజ



**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో :** వాసన్ ఐ కేర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో నేత్రదానంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఖమ్మం నగర మాజీ మేయర్ పూనుకొల్లు నీరజ పాల్గొని మాట్లాడారు. ప్రజలలో చాలామందికి నేత్రదానంపై అపోహలు ఉన్నాయని దీనిపై అవగాహన లేదని సోషల్ మీడియాలో మరియు మీడియా ద్వారా ప్రచారింపజేసి అవగాహన తీసుకురావాలని కోరారు ఒక దాత ఇద్దరుకు దృష్టిని దానం చేయవచ్చు అని అన్నారు. కళ్ళు మన శరీరంలో అత్యంత విలువైన భాగం కాబట్టి వాటిని చాలా జాగ్రత్తగా కాపాడుకోవాలని తదనంతరం నేత్రదానం చేయాలని సూచించారు. ఈ సందర్భంగా వాసన్ ఐ కేర్ హాస్పిటల్ డాక్టర్ కిషన్ డాక్టర్ శివరాం డాక్టర్ సృజన్ మాట్లాడుతూ వయస్సు లింగ భేదం లేకుండా ఎవరైనా నేత్రదానం చేయవచ్చు. కళ్ళద్దాలు ధరించేవారు మధుమేహం అధిక రక్తపోటు మొదలైన సమస్యలతో బాధపడేవారు కంటిశుక్లం శస్త్రచికిత్స చేయించుకున్నవారు కూడా కళ్ళను దానం చేయవచ్చు. ఎయిడ్స్ రేబిస్ హెపటైటిస్ బి/సి సెప్సిస్ లేదా కొన్ని రకాల క్యాన్సర్లు ఉన్నవారు నేత్రదానం చేయడానికి అనర్హులు. మరణించిన తర్వాత 4 నుండి 6 గంటల లోపు కళ్ళను సేకరించాల్సి ఉంటుందని కావున వ్యక్తి మరణించిన వెంటనే స్థానిక ఐ బ్యాంకుకు సమాచారం అందించాలని కోరారు. నేత్రదానం ప్రాముఖ్యత చాలామందికి తెలవదని అన్నారు. కళ్ళు తొలగించడం వల్ల ముఖం వికృతంగా మారదు. లక్షలాది మంది భారతీయులు కార్నియల్ అంధత్వంతో బాధపడుతున్నారు. సేకరించిన కళ్ళు ద్వారా అంధత్వం ఉన్నవారికి అమర్చి వారికి చూపు ప్రసాదించవచ్చు అని పేర్కొన్నారు. నేత్రదానం చేద్దాం చూపును పంచుదాం ! అని అవగాహన ర్యాలీ ని జడ్పీ సెంటర్ వరకు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ మానుకొండ వీరభద్రం మరియు వాసవి ఐ కేర్ హాస్పిటల్ ఖమ్మం బృందం పాల్గొన్నారు.



## సత్యానందం కుటుంబానికి భాగం సేవా ఫౌండేషన్ ఆర్థిక సాయం

**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన పాత్రికేయుడు మందా సత్యానందం కుటుంబానికి భాగం సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సాయం అందించారు. ఫౌండేషన్ నిర్వాహకులు, ఎన్నారై భాగం రాకేష్ రూ.10 వేల ఆర్థిక సాయం అందించగా, ఆయన మిత్రుడు రవికుమార్ రూ.2 వేల ఆర్థిక విరాళాన్ని అందించారు. ఆదివారం ఫౌండేషన్ నిర్వాహకులు భాగం రాధాకృష్ణ, రవికుమార్‌లు సత్యానందం స్వగృహానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ముందుగా సత్యానందం చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం రూ.12 వేల ఆర్థిక సాయాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ నిర్వాహకులు మాట్లాడుతూ.. సత్యానందం కుటుంబానికి తమ వంతు సహకారం అందించాలనే ఉద్దేశంతో ఈ ఆర్థిక సాయం అందించినట్లు తెలిపారు. సత్యానందం పిల్లల చదువులకు తమవంతు అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఆపదలో ఉన్న కుటుంబాలకు, సేవాభావంలో భాగం సేవా ఫౌండేషన్ ఎల్లప్పుడూ ముందుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాత్రికేయులు బానోతు శ్రీను, దేగల వేలాద్రి, సత్యానందం కుటుంబ సభ్యులు, ఫౌండేషన్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ లో ఉంటూనే కాంగ్రెస్ సభలో ఎమ్మెల్యే గాంధీ - బీఆర్ఎస్ నేత నవతారెడ్డి ఫైర్





**క్రైమ్ మిర్రర్ మియాపూర్:** బీఆర్ఎస్ పార్టీలో ఉన్నానంటూనే పీఏసీ చైర్మన్ పదవిని అనుభవిస్తూ, కాంగ్రెస్ అంతర్గత కార్యక్రమాల్లో పాల్గొనడంపై ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ తీరుపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. మియాపూర్ లోని నరేన్ గార్డెన్స్ లో కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహించిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (SIR-2) ఓటర్ నమోదు శిక్షణ సభలో రాహుల్ గాంధీ, సోనియా గాంధీ ఫోటోలతో ఏర్పాటు చేసిన వేదికపై టీపీసీసీ ప్రధాన కార్యదర్శి వి. జగదీశ్వర్ గౌడ్ తో కలిసి ఎమ్మెల్యే గాంధీ పాల్గొన్నారు. దీనిపై బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ కార్పొరేటర్ బొబ్బ నవతారెడ్డి తీవ్రంగా మండిపడ్డారు. "బీఆర్ఎస్ లోనే ఉన్నానని చెబుతూ కాంగ్రెస్ సభల్లో పాల్గొనడం ద్వంద్వ వైఖరి. ఎవరిని మెప్పించడానికి ఈ నాటకాలు? స్వలాభం కోసం ప్రజలను మోసం చేస్తున్నారు. ఇప్పటికైనా పార్టీ మారానని ఒప్పుకొని పీఏసీ పదవికి రాజీనామా చేయాలి" అని ఆమె డిమాండ్ చేశారు.

**మరోవైపు ఎమ్మెల్యే వర్గీయుల వాదన -**

ఓటు హక్కు, ఓటర్ నమోదు అనేది రాజకీయాలకు అతీతమైన ప్రజాస్వామ్య ప్రక్రియ అని, నియోజకవర్గ ఎమ్మెల్యేగా ప్రజా చైతన్య కార్యక్రమాల్లో పాల్గొనడంలో తప్పు లేదని, దీన్ని రాజకీయం చేయడం సరికాదని అంటున్నారు. మొత్తానికి ఈ వ్యవహారం శేరిలింగంపల్లిలో మరోసారి హాట్ టాపిక్ గా మారింది.

## అయ్యప్ప స్వామి నూతన కమిటీ ప్రమాణస్వీకారం సేవలో

**కోదాడ, ఆగస్టు 30 ( క్రైమ్ మిర్రర్ ) :** కోదాడ పట్టణంలోని శ్రీ అయ్యప్పస్వామి ఆలయ ప్రాంగణంలో నూతన ఆలయ పాలక కమిటీ ప్రమాణ స్వీకారం ఆదివారం ఘనంగా జరిగినది. ఆలయ అభివృద్ధి,నిత్య పూజా కార్యక్రమాలు, రాబోయే మండల కాలం మరియు భక్తజన సౌకర్యార్థం నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం జరిగింది. నూతన కమిటీ అధ్యక్షులుగా చల్లా రామ్మూర్తి, ప్రధాన కార్యదర్శిగా కొత్తూరు పూర్ణచంద్రరావు, కోశాధికారిగా ఎదలాపురం శ్రీనివాస్,ఉపాధ్యక్షులు గా దంతాల నాగయ్య,సురభి నరసయ్య, బొలిశెట్టి కృష్ణయ్య, గజ్జి సోమేశ్వరరావు, వంకాయలపాటి నాగేశ్వరరావు,నరగాని శంకర్ గౌడ్,కందరబోయిన వీరస్వామి ,ఓరుగంటి శ్రీనివాస్, బొరడి రాము, దేవాలయ కమిటీ సహాయ కార్యదర్శులుగా బాడిసే సత్యం,బిక్షమయ్య, నరసింహారావు,వెంకటేశ్వర్లు, కొత్తూరు శ్రీనివాసరావు హనుమంతరావు,కంచు సైదులు, హనుమంతరావు, యాద వెంకటేశ్వర్లు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా నూతన కమిటీ మాట్లాడుతూ స్వామివారి కృపతో తనపై ఉంచిన బాధ్యతను సమర్థవంతంగా నిర్వర్తిస్తానని తెలిపారు. ఆలయ సమగ్ర అభివృద్ధికి, భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేయడానికి నిరంతరం కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కుసుమ వెంకటరత్నం, వైస్ చైర్మన్ మల్లీశ్వరి ఆలయ అర్చకులు, భక్తబృందం మరియు పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.





# తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు బోనాల పండుగ ప్రతీక

## అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్న సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి



**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి:** తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు బోనాల పండుగ ప్రతీకగా నిలుస్తుందని ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, టాస్క్ సిఓఓ.సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి అన్నారు. నియోజకవర్గ పర్యటనలో భాగంగా ఆదివారం ఆమనగల్ మున్సిపాలిటీతో పాటు కడ్తాల్ మండలం కర్కల్ పహాడ్ గ్రామంలో నిర్వహించిన బోనాల పండుగ ఉత్సవాల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ప్రజలకు బోనాల పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ.. బోనాల పండుగ కేవలం ఒక పండుగ మాత్రమే కాదని, గ్రామదేవతలను భక్తిశ్రద్ధలతో కొలుస్తూ గ్రామ ప్రజల సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, పాడిపంటలు, సుభిక్షత కోసం అమ్మవార్లకు కృతజ్ఞతలు తెలియజేసే గొప్ప ఆధ్యాత్మిక సంప్రదాయమని అన్నారు. తెలంగాణ గ్రామీణ జీవన విధానంలో బోనాల సమర్పణకు ప్రత్యేక స్థానం ఉందని పేర్కొన్నారు. ఆడబిడ్డలు భక్తిశ్రద్ధలతో బోనాలు ఎత్తుకుని అమ్మవారి ఆలయాలకు చేరుకోవడం, మొక్కులు చెల్లించుకోవడం తరతరాలుగా కొనసాగుతున్న సంప్రదాయమని తెలిపారు. గ్రామదేవతల ఆశీస్సులతో గ్రామాలు సుభిక్షంగా ఉండాలని, ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని కోరుకుంటూ బోనాలు సమర్పించడం ఈ పండుగలోని ప్రధాన ఆధ్యాత్మిక విశిష్టత అని అన్నారు. మన పూర్వీకుల నుంచి వస్తున్న ఆచారాలు, సంస్కృతి, సంప్రదాయాలను భవిష్యత్ తరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని తెలిపారు. బోనాల ఉత్సవాల్లో పాల్గొనడం ఎంతో ఆనందంగా ఉందని, అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, పాడిపంటలతో సుభిక్షంగా ఉండాలని కోరుకుంటున్నట్లు సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆమనగల్ మున్సిపల్ చైర్మన్ పత్య నాయక్, కౌన్సిలర్లు మొక్తల వెంకటయ్య, నాగిళ్ల జగన్, ఎర్రవోలు మహేష్, ఎనుముల రమేష్, కర్కల్ పహాడ్ గ్రామ సర్పంచ్ తేజురాం, సీనియర్ నాయకులు అల్లాజీ గౌడ్, రచ్చ శ్రీరాములు, మైసయ్య, ఎగిరిశెట్టి వీరయ్య, జంతుక జానయ్య, గంగ రవి గౌడ్, నిరంజన్ గౌడ్, పూసల సత్యం, జంతుక కిరణ్, వస్పుల శ్రీశైలం, కుమార్ గౌడ్, సతీష్ గౌడ్, బాలకృష్ణ గౌడ్, గుండ్రాతి నరేష్ గౌడ్, పట్నం రాఘవేందర్, వీరయ్య వడ్డే, విష్ణు, కృష్ణ, మహేష్, అశోక్, జలీల్ తదితరులు పాల్గొన్నారు.

## రామప్పను సందర్శించిన ఐటీడీఏ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్

### కుటుంబ సమేతంగా రామప్ప రామలింగేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

**క్రైమ్ మిర్రర్, వెంకటాపూర్ :** ములుగు జిల్లా మండలంలోని పాలంపేట గ్రామంలో ప్రసిద్ధి చెందిన రామప్ప దేవాలయాన్ని ఐటీడీఏ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ప్రతాప్ కుటుంబ సమేతంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు హరీశ్ శర్మ, ఉమాశంకర్ ఆయనకు స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా రామప్ప దేవాలయ చరిత్ర, విశిష్ట శిల్పకళ, ఆలయ నిర్మాణ ప్రత్యేకతలను టూరిజం గైడ్ గోరంట్ల విజయ్ కుమార్ ఆయనకు వివరించారు. అనంతరం రామప్ప చెరువును కూడా సందర్శించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో ఇమ్మడి భాస్కర్‌తో పాటు టూరిస్ట్ పోలీసులు, దేవాదాయ, పురావస్తు, పర్యాటక శాఖల సిబ్బంది పాల్గొన్నారు.



క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
4 సోమవారం 31-8-2026

# హైడ్రాకు మద్దతుగా మణికొండలో వాక్ విత్ హైడ్రా

## ప్రజా ఆస్తుల పరిరక్షణకు భారీగా తరలివచ్చిన కాలనీ ప్రతినిధులు

## చెరువులు, కుంటలు, నాలాలు, పార్కులు కాపాడాలంటూ నినాదాలు

## హైడ్రాకు సంపూర్ణ మద్దతు ప్రకటించిన స్థానికులు

**గండిపేట(క్రైమ్ మిర్రర్):** ప్రజా ఆస్తుల పరిరక్షణకు మద్దతుగా మణికొండలో వాక్ విత్ హైడ్రా ర్యాలీ ఘనంగా నిర్వహించారు. చెరువులు, కుంటలు, నాలాలు, పార్కులు, స్మశాన స్థలాలు వంటి ప్రజా ఆస్తులను కబ్జాల నుంచి రక్షించేందుకు హైడ్రా చేపడుతున్న చర్యలకు సంఘీభావంగా వివిధ కాలనీల ప్రజలు పెద్ద సంఖ్యలో ర్యాలీలో పాల్గొన్నారు. మణికొండ మర్రిచెట్టు వద్ద ప్రారంభమైన ర్యాలీ పంచవటి కాలనీ మీదుగా హుడా కాలనీ వరకు కొనసాగింది. కాలనీల రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులతో పాటు మహిళలు, యువత, సీనియర్ సిటిజన్లు, సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లు, స్థానికులు ఉత్సాహంగా పాల్గొని హైడ్రాకు తమ మద్దతును ప్రకటించారు. ఈ కార్యక్రమాన్ని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర మీడియా, కమ్యూనికేషన్స్ కోఆర్డినేటర్ వాసిరెడ్డి నరేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ర్యాలీ సందర్భంగా వాసిరెడ్డి నరేష్, సీనియర్ జర్నలిస్ట్ తిప్పరాజు రమేష్ బాబు, తానాషా నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు దామరాజు సీతారాం దాస్ మాట్లాడుతూ ప్రజా ఆస్తులను కబ్జాల నుంచి రక్షించేందుకు హైడ్రా చేపడుతున్న చర్యలను అభినందించారు. చెరువులు, కుంటలు, నాలాలు, పార్కులు, స్మశాన స్థలాలు వంటి ప్రజా వనరులు భవిష్యత్ తరాలకు కూడా అందుబాటులో ఉండేలా వాటిని పరిరక్షించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజా ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని పనిచేసే వ్యవస్థకు ప్రజల నుంచి సహకారం అందించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. చెరువులు, కుంటలు, నాలాలు కేవలం నీటి వనరులు మాత్రమే కాదని, నగర పర్యావరణ వ్యవస్థలో అవి కీలక భాగాలని నాయకులు పేర్కొన్నారు. వాటి పరిరక్షణతో వర్షపు నీటి నిర్వహణ మెరుగుపడి,




నగరంలో వరదల సమస్యను తగ్గించేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. అభివృద్ధి అవసరమే.. కానీ ప్రజా ఆస్తులు, ప్రకృతి వనరులను దెబ్బతీసే అభివృద్ధి ప్రజలకు ప్రయోజనం చేకూర్చదు. ప్రజా ఆస్తులు ప్రజలకే చెందాలి. వాటి పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా నిలవాలి అని వారు అన్నారు. హుడా కాలనీ అధ్యక్షులు దాస్, వెంకటేశ్వరరావు, అల్కపూరి టౌన్షిప్‌కు చెందిన రవి, ప్రజా సేవా సమితి సలహాదారు, సీనియర్ జర్నలిస్ట్ తిప్పరాజు రమేష్ బాబు, అధ్యక్షుడు రాజేష్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి సత్య సీతారామ రాజు, సంఘ సేవకులు మొహమ్మద్ ఇక్బాల్, శివ శంకర్ రావు, హుస్సేన్, ఎం.ఆర్.పి.ఎస్. నాయకుడు కుమ్మరి సత్యనారాయణ, కాంగ్రెస్ బ్లాక్ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు ఇందిరా, కాంగ్రెస్ మహిళా అధ్యక్షులు సావిత్రి, ప్రభావతి, మాజీ ఎంపీటీసీ రాజు, చిత్రపురి కాలనీకి చెందిన రాము తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా పంచవటి కాలనీ, శివాజీనగర్, ఎంప్లాయిస్ కాలనీ, షిరిడీ సాయినగర్, హనుమాన్‌నగర్, శివపురి కాలనీ, చైతన్య కాలనీ, భాగ్యలక్ష్మి కాలనీ, శ్రీనివాస కాలనీ, శ్రీలక్ష్మీనగర్ తదితర ప్రాంతాల నుంచి రెసిడెంట్స్ అసోసియేషన్ ప్రతినిధులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. మహిళలు, యువత, సీనియర్ సిటిజన్లు, సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లు సైతం ర్యాలీలో పాల్గొని ప్రజా ఆస్తుల పరిరక్షణకు తమ సంఘీభావాన్ని తెలిపారు. ప్రజా ఆస్తుల పరిరక్షణ, చెరువులు--కుంటలు--నాలాల సంరక్షణ కోసం హైడ్రా చేపడుతున్న చర్యలకు తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని ర్యాలీలో పాల్గొన్న కాలనీ ప్రతినిధులు స్పష్టం చేశారు. ప్రజా ఆస్తులు కబ్జాలకు గురికాకుండా కాపాడేందుకు అధికారులు తీసుకునే చర్యలకు ప్రజలు కూడా సహకరించాలని వారు పిలుపునిచ్చారు. ప్రకృతి వనరులను కాపాడితేనే భవిష్యత్ తరాలకు సురక్షితమైన నగరాన్ని అందించగలమని పేర్కొన్నారు.



# బుద్వేల్‌లో భూ బకాసురుల దాహం!

## ప్రభుత్వ ఆస్తిపై కబ్జా యత్నం.. అడ్డుకున్న గ్రామస్తులు

## 1987లో నిర్మించిన పంప్‌హౌస్‌ను తొలగించే ప్రయత్నం..

### అధికారుల తక్షణ జోక్యానికి డిమాండ్



**గండిపేట(క్రైమ్ మిర్రర్):** రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధిలోని బుద్వేల్‌లో ప్రభుత్వ ఆస్తిపై కబ్జా యత్నం కలకలం రేపింది. ప్రభుత్వానికి చెందిన విలువైన స్థలాన్ని ఆక్రమించేందుకు కొందరు ప్రయత్నిస్తున్నారంటూ గ్రామస్తులు ఆరోపించడంతో స్థానికంగా ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. కబ్జా యత్నాన్ని గుర్తించిన గ్రామస్తులు అక్కడికి చేరుకుని అడ్డుకోవడంతో పరిస్థితి అదుపులోకి వచ్చింది. గ్రామస్తుల వివరాల ప్రకారం.. బుద్వేల్ గ్రామంలో 1987లో అప్పటి విద్యాశాఖ మంత్రి ఇంద్రారెడ్డి హయాంలో ప్రజల అవసరాల కోసం పంప్‌హౌస్ నిర్మించారు. అప్పటి నుంచి ఆ ప్రదేశం ప్రభుత్వ అవసరాలకు సంబంధించిన ఆస్తిగా ఉందని గ్రామస్తులు చెబుతున్నారు. అయితే ప్రస్తుతం ఈ స్థలంపై కొందరు కన్నేసి, అక్కడ ఉన్న పంప్‌హౌస్‌ను తొలగించి స్థలాన్ని స్వాధీనం చేసుకునేందుకు ప్రయత్నిస్తున్నారని వారు ఆరోపిస్తున్నారు. పంప్‌హౌస్‌ను తొలగించే ప్రయత్నం జరుగుతున్నట్లు గుర్తించిన గ్రామస్తులు వెంటనే అక్కడికి చేరుకున్నారు. ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించేందుకు ఎలాంటి ప్రయత్నాలు చేసినా సహించేది లేదని స్పష్టం చేస్తూ పనులను అడ్డుకున్నారు. ప్రభుత్వ ఆస్తులు ప్రజల ఆస్తులేనని, వాటిని పరిరక్షించాల్సిన బాధ్యత అధికారులపై ఉందని గ్రామస్తులు పేర్కొన్నారు. పంప్‌హౌస్‌కు సంబంధించిన భూమి హక్కులు, ప్రభుత్వ రికార్డులు, రెవెన్యూ పత్రాలను అధికారులు వెంటనే పరిశీలించాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. స్థలానికి సంబంధించిన పూర్తి వివరాలను బహిర్గతం చేసి, ప్రభుత్వ భూమి అయితే దానిని రక్షించేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. బుద్వేల్ పరిసరాల్లో ప్రభుత్వ స్థలాలపై భవిష్యత్‌లో ఎలాంటి ఆక్రమణలకు అవకాశం లేకుండా రెవెన్యూ, మున్సిపల్, సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు. ప్రభుత్వ ఆస్తులను ఆక్రమించేందుకు ప్రయత్నించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. ప్రభుత్వ స్థలాలను కాపాడాల్సిన బాధ్యత అధికారులదేనా? లేక కబ్జా యత్నాలను అడ్డుకోవాల్సిన బాధ్యత గ్రామస్తులదేనా? అనే ప్రశ్నలు ప్రస్తుతం బుద్వేల్‌లో చర్చనీయాంశంగా మారాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి స్థలానికి సంబంధించిన రికార్డులను పరిశీలించి, వాస్తవాలను ప్రజల ముందుంచాలని స్థానికులు కోరుతున్నారు.

# సంగారెడ్డి జిల్లా బీజేపీ స్పోర్ట్స్ సెల్ కన్వీనర్ గా కృష్ణ మూర్తి చారి...

**క్రైమ్ మిర్రర్ శేరిలింగంపల్లి :** భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రామచందర్ రావు ఆదేశాల మేరకు సంగారెడ్డి జిల్లా బిజెపి అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి వివిధ సెల్ లకు కన్వీనర్లను నియమించారు. ఈ కార్యక్రమంలో భాగంగా సంగారెడ్డి జిల్లా స్పోర్ట్స్ సెల్ కన్వీనర్ గా కంజర్ల కృష్ణమూర్తి ని నియమించారు, ఈ సందర్భంగా కంజర్ల కృష్ణమూర్తి మాట్లాడుతూ తనకు ఈ పదవిని ఇచ్చినందుకు రాష్ట్ర అధ్యక్షులు రామచందర్ రావు, మెదక్ ఎంపీ రఘునందన్ రావు, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అంజిరెడ్డి, మరియు జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి లకు కృతజ్ఞతలు తెలిపారు. సంగారెడ్డి జిల్లా మరియు పటాన్చెరువు నియోజకవర్గం భారతీయ జనతా పార్టీ కార్యవర్గ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. తనకు ఇచ్చిన సంగారెడ్డి జిల్లా స్పోర్ట్స్ సెల్ కన్వీనర్ బాధ్యతలను సమర్థవంతంగా మరియు పార్టీ అభివృద్ధి చెందే విధంగా నిర్వహిస్తానని, భారతీయ జనతా పార్టీ యొక్క సిద్ధాంతాలను మరియు పార్టీని బలోపేతం చేయడానికి కృషి చేస్తానని కృష్ణమూర్తి అన్నారు..



# సెక్రటేరియట్ ముట్టడిని విజయవంతం చేద్దాం

## మాలమహానాడు వికారాబాద్ జిల్లా అధ్యక్షులు బి వెంకటేష్

క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల:మాలలకు జరుగుతున్న అన్యాయాన్ని ప్రభుత్వం ఆలోచన చేయాలని రోస్టర్ విధానాన్ని సవరించాలని ఆగస్టు 31న చలో సెక్రటేరియట్ ముట్టడి విజయవంతం చేయాలని వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు బి వెంకటేష్ తెలపారు. ఆదివారం పత్రిక సమావేశంలో మాట్లాడుతూ మాల సామాజిక వర్గానికి సంబందించి విద్యా ఉద్యోగ అవకాశాలలో జరుగుతున్న అన్యాయాన్ని అరికట్టాలని రోస్టర్ విధానాన్ని సమీక్షించి సవరించాలని డిమాండ్ చేస్తూ చలో సెక్రటేరియట్ ముట్టడికి పిలుపునివ్వడం జరిగింది. రాజ్యాంగం కల్పించిన రిజర్వేషన్ ఉద్దేశం అణగారిన వర్గాలకు విద్య ఉద్యోగ రంగాల్లో సమాన అవకాశాలు కల్పించడమేనని అయితే ప్రస్తుత రోస్టర్ విధానం కారణంగా మాలలకు రావాల్సిన అవకాశాలు తగ్గిపోతున్నాయని ఆరోపించారు. రోస్టర్‌లో 22 మహిళకు 46 పురుషులకు స్థానం ఉండటం వల్ల ప్రతి ఉద్యోగ నియామకంలో మాలలకు అవకాశం రాని పరిస్థితులు ఏర్పడుతున్నాయని అన్నారు.ఒక తరం విద్యార్థులు నిరుద్యోగులు అవకాశాలు కోల్పోయే విధంగా రోస్టర్ విధానం ఉండకూడదని పేర్కొన్నారు.గత 30 ఏళ్లుగా వర్గీకరణకు వ్యతిరేకంగా మాలలు ప్రజాస్వామ్య పద్ధతిలో పోరాటాలు చేస్తున్నారని దళితుల ఐక్యత కోసం ఎన్నో ఉద్యమాలు నిర్వహించామని తెలిపారు.రాష్ట్రంలోని మంత్రులు ఎమ్మెల్యేలు ప్రజాప్రతినిధులకు అనేకసార్లు వినతిపత్రాలు అందజేసినా సమస్య పరిష్కారం కాలేదని అన్నారు.మాల విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించి ఉద్యోగాల కోసం పోటీ పడుతున్నప్పటికీ నియామకాల సమయంలో రోస్టర్ విధానం కారణంగా సరైన అవకాశం దక్కకపోతే వారి కష్టం వృథా అవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రతి ఉద్యోగ నియామకంలో రోస్టర్ పాయింట్లను



పారదర్శకంగా ప్రకటించాలని ఏ వర్గానికి ఎన్ని ఉద్యోగ అవకాశాలు దక్కుతున్నాయనే వివరాలను స్పష్టంగా వెల్లడించాలని డిమాండ్ చేశారు.జనాభా నిష్పత్తి రిజర్వేషన్ హక్కులు రోస్టర్ అమలు తీరుపై ప్రభుత్వం సమగ్రంగా పరిశీలన చేయాలని కోరారు.రోస్టర్ విధానంపై ప్రత్యేకంగా ఉపసంఘాన్ని ఏర్పాటు చేసి మాలలకు జరుగుతున్న అన్యాయాన్ని ప్రభుత్వం గుర్తించి తగిన చర్యలు తీసుకోవాలని అన్నారు. మాల ప్రజాప్రతినిధులు ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు మంత్రులు ఈ సమస్యను ప్రభుత్వం దృష్టికి బలంగా తీసుకెళ్తామన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం పునరాలోచన చేసి మాల సామాజిక వర్గానికి న్యాయం చేయాలని కోరుతున్నా మనీ అన్నారు.అలేనిపక్షంలో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. చలో సెక్రటేరియట్ ముట్టడిని విజయవంతం చేయాలని మాల ఉద్యోగులు విద్యార్థులు నిరుద్యోగులు యువతకు జిల్లా నలుమూలల నుంచి భారీ ఎత్తున రావాలని వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు బి వెంకటేష్ పిలుపునిచ్చారు.

# బంద్‌ను విజయవంతం చేయాలి: మాజీ శాసనసభ్యులు శ్రీ బొల్లం మల్లయ్య యాదవ్

**కోదాడ ఆగస్టు 30 క్రైమ్ మిర్రర్ :** కోదాడ పట్టణంలో 32 వ వార్డులో పాన్ డబ్బా నిర్వహించుకుంటూ జీవనం సాగిస్తున్న నిరుపేద మహిళ గంధం కనకమ్మ పై కోదాడ సీఐ శివ శంకర్ దౌర్జన్యంగా వ్యవహరించారని ఆరోపిస్తూ బీఆర్ఎస్ తలపెట్టిన బంద్‌ను విజయవంతం చేయాలని మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ కోరారు. ఆదివారం కోదాడ పట్టణంలో మార్నింగ్ వాక్‌లో భాగంగా ప్రజలను కలిసి బంద్‌కు మద్దతు ఇవ్వాలని ఆయన కోరారు. పేద మహిళపై దౌర్జన్యంగా వ్యవహరించడం సరికాదని, ప్రజల హక్కులను కాపాడాల్సిన పోలీసులే ఇలా వ్యవహరించడం బాధాకరమని అన్నారు. బాధిత మహిళకు న్యాయం జరిగే వరకు బీఆర్ఎస్ అండగా ఉంటుందని తెలిపారు. కనకమ్మకు న్యాయం చేయడంతో పాటు ఘటనకు బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రజలు స్వచ్ఛందంగా బంద్‌లో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.



# రామప్ప దేవాలయంను సందర్శించిన జర్మనీ దేశస్తులు

**క్రైమ్ మిర్రర్, వెంకటాపూర్ :** మండలంలోని పాలంపేట గ్రామంలోని రామప్ప దేవాలయంను అదివారం జర్మనీ దేశానికి చెందిన కేబ్లిజ్ యంగ్, యులి స్టేయింబ్, చీకో స్ట్రాన్ లుసందర్శించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు హరీశ్ శర్మ, ఉమాశంకర్ లు వారికి స్వాగతం పలికి ప్రత్యేక పూజలు చేసి తీర్థప్రసాదాలు అందజేశారు. . ఆలయ చరిత్ర, శిల్పకళ ప్రాముఖ్యత గురించి టూరిజం గైడ్ గోరంట్ల విజయ్ కుమార్ వారికి వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లడుతూ బ్యూటిపుల్ టెంపుల్ రామప్ప అని అన్నారు. అనంతరం రామప్ప చెరువు సందర్శించి బోటింగ్ చేశారు. వారి వెంట ఈవో ఇమ్మడి భాస్కర్, టూరిస్ట్ పోలిసులు, దేవాదాయ, పురావస్తు, టూరిజం శాఖల సిబ్బంది ఉన్నారు



## ఎన్ఎండిసి హైదరాబాద్ మారథాన్‌లో ఉత్సాహ భరితంగా పాల్గొన్న

# తెలంగాణ పోలీస్ అకాడమీ ట్రై నీ అధికారులు






**గండిపేట(క్రైమ్ మిర్రర్):** హైదరాబాద్ నగరంలో నెక్లెస్ రోడ్ నుంచి గచ్చిబౌలి జిఎంసి బాలయోగి స్టేడియం వరకు నిర్వహించిన 15వ ఎన్ఎండిసి హైదరాబాద్ మారథాన్--2026లో తెలంగాణ పోలీస్ అకాడమీకి చెందిన ట్రై నీ అధికారులు ఉత్సాహభరితదంగా పాల్గొని ఫిట్‌నెస్, క్రమ శిక్షణ, పట్టుదల, టీమ్ స్పిరిట్‌ను చాటిచెప్పారు. దేశవ్యాప్తంగా నిర్వహించే ప్రముఖ రన్నింగ్ ఈవెంట్లలో ఒకటైన ఈ మారథాన్‌లో 30 వేల మందికి పైగా పాల్గొని నగరాన్ని క్రీడా స్ఫూర్తితో నింపారు.

**260 మంది ట్రై నీ అధికారుల భాగస్వామ్యం...**

తెలంగాణ పోలీస్ అకాడమీలో శిక్షణ పొందుతున్న 112 మంది ప్రొబేషనరీ డిప్యూటీ సూపరింటెండెంట్స్ ఆఫ్ పోలీస్‌తో పాటు 148 మంది ఆంధ్రప్రదేశ్ ఎక్సై ?సజ్ అండ్ ప్రొహిబిషన్ సబ్ ఇన్‌స్పెక్టర్లు కలిసి మొత్తం 260 మంది ట్రై నీ అధికారులు హాఫ్ మారథాన్, 10కే రన్‌లలో పాల్గొన్నారు. శారీరక దారుఢ్యం పోలీసు అధికారుల వత్తిపరమైన సామర్థ్యంలో కీలక భాగమని చాటుతూ, ట్రై నీ అధికారులు అత్యంత ఉత్సాహంతో పరుగులో పాల్గొన్నారు. వయస్సు, వత్తి, ప్రాంతాలకు అతీతంగా వివిధ వర్గాల ప్రజలతో కలిసి పరుగెత్తడం వారికి కొత్త ఉత్సాహాన్ని, స్ఫూర్తిని అందించింది.

**డైరెక్టర్ అభిలాషా బిస్త్ మార్గదర్శకత్వంలో...**

తెలంగాణ పోలీస్ అకాడమీ డైరెక్టర్ అభిలాషా బిస్త్ మార్గదర్శకంలో ట్రై నీ అధికారులను ఈ ప్రతిష్టాత్మక క్రీడా కార్యక్రమంలో భాగస్వాములను చేశారు. శిక్షణలో ఇండోర్ అంశాలతో పాటు ఔట్‌డోర్ శిక్షణ,



శారీరక దారుఢ్యం, క్రమ శిక్షణకు అకాడమీ ప్రత్యేక అప్రధాన్యత ఇస్తుంది.

**ఔట్‌డోర్ విభాగం సమన్వయం..**

మారథాన్‌లో ట్రై నీ అధికారుల భాగస్వామ్యాన్ని విజయవంతం చేయడంలో అకాడమీ ఔట్ డోర్ విభాగం కీలక పాత్ర పోషించింది. అసిస్టెంట్ డైరెక్టర్ యార్లగడ్డ రాంబాబు ఆధ్వర్యంలో డీఎస్పీలు బి.కృష్ణ తిరుపతి, జగదీష్, లైజనింగ్ ఆఫీసర్‌ల సమన్వయంతో, ఔట్‌డోర్ రిజర్వ్ ఇన్‌స్పెక్టర్లు చైతన్య, ఫణి, అబ్దుల్ నాహెర్, ప్రవీణ్‌లు, ట్రై నీల సహకారంతో పాల్గొనే అధికారులకు అవసరమైన మార్గదర్శకత్వం సమన్వయం కల్పించారు.

**క్రమశిక్షణతో కూడిన ఉత్సాహం..**

మారథాన్ మార్గంలో ఏర్పాటు చేసిన హైడ్రేషన్



పాయింట్లు, పాల్గొనేవారికి అందించిన సహాయ సహకారాలు, ట్రాఫిక్ మేనేజ్‌మెంట్ మరియు ఇతర ఏర్పాట్లు అత్యంత సమర్థవంతంగా నిర్వహించబడ్డాయి. కార్యక్రమం మొత్తం సమన్వయం, ప్రణాళిక, వృత్తిపరమైన నిర్వహణకు ప్రతీకగా నిలిచింది. వివిధ వయస్సులు, వృత్తులు, సామాజిక నేపథ్యాలకు చెందిన వేలాది మంది ఒకే లక్ష్యంతో పరుగెత్తడం ద్వారా అందరికీ ఫిట్‌నెస్ -- క్రీడల ద్వారా ఐక్యత అనే సందేశాన్ని మారథాన్ ప్రతిబింబించింది. తెలంగాణ పోలీస్ అకాడమీ ట్రైనీ అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం ద్వారా ఆరోగ్యవంతమైన పోలీసులు -- ఆరోగ్యవంతమైన సమాజం అనే భావనకు మరింత బలం చేకూర్చారు. పోలీసు అధికారుల శారీరక దారుఢ్యం, మానసిక స్థైర్యం, టీమ్ వర్క్, ప్రజలతో అనుసంధానం పెంపొందించడంలో ఇటువంటి క్రీడా కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరమని అకాడమీ అధికారులు పేర్కొన్నారు.



## మున్సిపల్ కార్మికునికి విధులు నిర్వహిస్తున్న సమయంలో యాక్సిడెంట్ పట్టించుకోని అధికారులు

**తెలంగాణ మున్సిపల్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ వనంపల్లి జైపాల్‌రెడ్డి**

**గండిపేట(క్రైమ్ మిర్రర్):** మున్సిపల్ కార్మికునికి విధులు నిర్వహిస్తున్న సమయంలో యాక్సిడెంట్ జరిగిన అధికారులు పట్టించుకోవడం లేదని తెలంగాణ మున్సిపల్ స్టాఫ్ అండ్ కాంట్రాక్ట్ ఔట్‌సోర్సింగ్ వర్కర్స్ యూనియన్(ఏఐటీయూసీ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ వనంపల్లి జూపాల్‌రెడ్డి అన్నారు. రంగారెడ్డి జిల్ల మున్సిపల్ సంఘం అధ్యక్షులు టి.ఆనంద్‌తో కలిసి శివరాంపల్లిలోని పారిశుధ్య కార్మికుడు ఎస్.రామచంద్రయ్యను ఆదివారం పరామర్శించారు. ఈ సందర్భంగా వనంపల్లి జైపాల్‌రెడ్డి మాట్లాడుతూ అత్తాపూర్ సర్కిల్ మైలార్‌దేవ్‌పల్ల డివిజన్ గగన్‌పహాడ్ ప్రాంతంలో రోజు మాదిరిగా 28వ తేదీన పారిశుధ్య విధులు నిర్వహిస్తున్న ఎస్.రామచంద్రయ్య శాతంరాయి మధ్య సర్వీస్ రోడ్డులో చెత్త కుప్పలు ఎత్తుతున్న సమయంలో బైక్ యాక్సిడెంట్ కావడంతో కార్మికుడికి రెండు మోకాళ్లకు, నడుములకు బలమైన గాయాలు అయ్యాయన్నారు. అధికారులు పారిశుధ్య కార్మికులచే విధులు పర్యవేక్షణ చేస్తున్నప్పటికి మైలార్‌దేవ్‌పల్లి ప్రాంతంలో శానిటేషన్ సూపర్‌వైజర్(ఎస్ఎస్)కు కార్మికులని పని చేయాలని ఒత్తిడి చేయడమే తప్ప కార్మికులకు ప్రమాదాలు జరిగిన నిర్లక్ష్య ధోరణితో వ్యవహరిస్తున్నారన్నారు. వీళ్లకు కార్మికలు ప్రమాదాలకు గురైన సరే ప్రతి రోజు విధులు నిర్వించాలని కార్మికులపై ప్రతి రోజు ఒత్తిడి చేయడమే తప్ప కార్మికుల ఆరోగ్యాలు ఏ విధంగా ఉన్నాయని ఏ ఒక్కరిని కూడా పలకరించరన్నారు. అధికారులు ఇప్పటికైనా ప్రమాదాలు జరిగిన సమయంలో స్పందించి కార్మికులకు న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. మూడు రోజులైనా కార్మికుని ఏ ఒక్క అధికారి ఊడా పలకరించిన పాపాన పోలేదన్నారు. ఇప్పటికైనా కార్మికుడు అంటే నిర్లక్ష్య ధోరణి వదలాలని హెచ్చరించారు. ఈ పరామర్శలో నాయకులు, కార్మికులున్నారు.

## బిజెపి పార్టీ మైనారిటీ మోర్చా జిల్లా అధ్యక్షులుగా ఎండి రజాక్ పాషా

**రాష్ట్ర మైనార్టీ మోర్చా అధ్యక్షులు జగ్ మోహన్ సింగ్ నియామక పత్రం అందజేత**



**క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల:** బిజెపి పార్టీ మైనార్టీ మోర్చా జిల్లా అధ్యక్షులుగా ఇప్పాయిపల్లి గ్రామానికి చెందిన ఎండి రజాక్ పాషాను నియమించడం జరిగింది. తెలంగాణ రాష్ట్ర బిజెపి పార్టీ మైనారిటీ మోర్చా అధ్యక్షులు జగ్ మోహన్ సింగ్ ద్వారా శనివారం నియామక పత్రం అందజేశారు. వికారాబాద్ జిల్లా బిజెపి పార్టీ కన్వీనర్ కరణం ప్రహ్లాద రావు బిజెపి పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ మారుతీ కిరణ్ బూనేటి ఆధ్వర్యంలో రజాక్ పాషాను నియమించడం జరిగింది. ఈ సందర్భంగా నియమితులైన రజక్ పాషా మాట్లాడుతూ బిజెపి పార్టీ అభివృద్ధికై పాటుపడతానని మైనారిటీ లందర్ని బిజెపి పార్టీ వైపు మళ్లించేటట్లుగా పనిచేస్తానని కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చే నిధులను మైనారిటీలకు చెందే విధంగా కృషి చేస్తానని వారు తెలిపారు. నాపై నమ్మకం ఉంచి మైనార్టీ మోర్చా జిల్లా అధ్యక్షులుగా నియమించిన బిజెపి జిల్లా కన్వీనర్ ప్రహ్లాద్ రావుకు పరిగి నియోజక వర్గ బిజెపి పార్టీ ఇన్చార్జి మారుతి కిరణ్ భూనేటికి జిల్లా బిజెపి పార్టీ నాయకులకు ప్రత్యేక మైన కృతజ్ఞతలు శు భాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కుల్కచర్ల బిజెపి పార్టీ మండల అధ్యక్షులు గుడాల వెంకటేష్, బిజెపి పార్టీ సీనియర్ నాయకులు కొత్తపల్లి వెంకటయ్య, యువ నాయకులు ఎండి గోర్యా బిజెపి పార్టీ జిల్లా నాయకులు మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మానసిక వికలాంగురాలిపై దారుణం

**పాడుబడ్డ ఇంట్లోకి లాక్కెళ్లి.. చేతులు, కాళ్లు కట్టేసి అత్యాచారం**

**దామరచర్ల మండలం బొత్తలపాలెంలో ఘటన**


**నిందితుల కోసం పోలీసుల గాలింపు**

**మిర్యాలగూడ క్రైమ్ మిర్రర్, ఆగస్టు 30:** మానసిక వికలాంగురాలని కూడా చూడకుండా కామాంధులు దారుణానికి ఒడిగట్టారు. ఇంట్లో ఒంటరిగా ఉన్న 54 ఏళ్ల మహిళను పక్కనే ఉన్న పాడుబడ్డ ఇంట్లోకి లాక్కెళ్లి.. బైండింగ్ వైర్‌తో చేతులు, కాళ్లు కట్టేసి అత్యాచారానికి పాల్పడ్డారు. నల్లగొండ జిల్లా దామరచర్ల మండలం బొత్తలపాలెంలో ఆదివారం ఈ ఘటన వెలుగుచూసింది.స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన మానసిక వికలాంగురాలు తన వృద్ధ తల్లితో కలిసి ఉంటోంది. తల్లి కూలి పనులకు వెళ్తూ కుమార్తెను చూసుకుంటోంది. ఆదివారం కుమార్తెను ఇంటి వద్దే ఉంచి ఆసుపత్రికి వెళ్లింది. ఇదే అదునుగా భావించిన గుర్తుతెలియని వ్యక్తులు ఇంట్లో ఒంటరిగా ఉన్న ఆమెను సమీపంలోని పాడుబడ్డ ఇంట్లోకి తీసుకెళ్లారు. అనంతరం ఆమె చేతులు, కాళ్లను బైండింగ్ వైర్‌తో కట్టేసి అఘాయిత్యానికి పాల్పడినట్లు పోలీసులు తెలిపారు.ఆసుపత్రి నుంచి తిరిగొచ్చిన తల్లికి కుమార్తె ఇంట్లో కనిపించకపోవడంతో చుట్టుపక్కల గాలించింది. ఈ క్రమంలో పాడుబడ్డ ఇంటి నుంచి అరుపులు, మూలుగులు వినిపించడంతో అక్కడికి వెళ్లి చూడగా కుమార్తె చేతులు, కాళ్లు కట్టేసిన స్థితిలో కనిపించింది. దీంతో ఆమె కన్నీరుమున్నీరైంది. స్థానికుల సహాయంతో వెంటనే వాడపల్లి పోలీసులకు సమాచారం అందించింది.సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. బాధితురాలి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, వైద్య పరీక్షల కోసం ఆమెను ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించినట్లు మిర్యాలగూడ రూరల్ సీఐ పీఎన్‌డీ ప్రసాద్ తెలిపారు. నిందితుల కోసం గాలింపు చేపట్టినట్లు పేర్కొన్నారు.

**మైనర్ అదుపులోకి?**

ఈ ఘటనలో నిందితుడిగా అనుమానిస్తున్న అదే గ్రామానికి చెందిన ఓ మైనర్ బాలుడిని పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. అఘాయిత్యంలో ఇంకా ఎంతమంది పాల్గొన్నారు? అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిసింది. అయితే మైనర్‌ను అదుపులోకి తీసుకున్న విషయాన్ని పోలీసులు అధికారికంగా ధ్రువీకరించలేదు.


క్రైమ్ మిర్రర్ తెలుగు వెబ్‌సైట్‌కు
కంటెంట్ రైటర్లు కావలెను
సీనియర్లకు మాత్రమే ప్రాధాన్యం



తెలుగులో న్యూస్, ఇన్వెస్టిగేటివ్ రిపోర్టింగ్, సోషల్ అప్‌డేట్స్ మరియు ఫీచర్ రైటింగ్‌లో ఆసక్తి ఉన్న వారికి మంచి అవకాశం.

క్రైమ్ మిర్రర్ తెలుగు డిజిటల్ మీడియా టీమ్ విస్తరణలో భాగంగా అనుభవజ్ఞులైన కంటెంట్ రైటర్లు (సీనియర్ జర్నలిస్టులు, సబ్ ఎడిటర్లు) అవసరం.

తెలుగు భాషపై పట్టు, వార్తా రచనా నైపుణ్యం ఉండాలి. రాజకీయ, క్రైమ్, సోషల్ ఇష్యూస్, ఫీల్డ్ రిపోర్టింగ్‌పై అనుభవం ఉంటే ప్రాధాన్యం.

న్యూస్ వెబ్‌సైట్, ప్రింట్, డిజిటల్ జర్నలిజంలో కనీసం 1 సంవత్సరాల అనుభవం తప్పనిసరి.

స్వతంత్రంగా వార్తలు సిద్ధం చేయగలగాలి, ఫ్యాక్ట్ చెక్ అవగాహన ఉండాలి.

సీనియర్ కంటెంట్ రైటర్స్, సబ్ ఎడిటర్ (డెస్క్ న్యూస్ ఎడిటింగ్), ఫీల్డ్ రిపోర్టర్, ప్రాంతీయ కవరేజ్ కోసం.

సీనియర్ జర్నలిస్టులు, డెస్క్ అనుభవం ఉన్నవారికి మాత్రమే ప్రాధాన్యం ఇవ్వబడుతుంది.

ఫ్రీలాన్స్ లేదా పార్ట్‌టైమ్ ఆధారంగా కూడా అవకాశాలు అందుబాటులో ఉన్నాయి.

9393929595


## గోపీనగర్ లో ఘనంగాబోనాల ఉత్సవాలు



**క్రైమ్ మిర్రర్ శేరిలింగంపల్లి :** శేరిలింగంపల్లి నియోజకవర్గం గోపి నగర్ లో ఉండే శేరిలింగంపల్లి నిజం చెపుతాం విలేకరి ఇంచార్జి తన కుటుంబం తో కలిసి శేరిలింగంపల్లిలోని గోపీనగర్‌లో అమ్మవారి ఆలయం వద్ద బోనాల ఉత్సవాలను ఆదివారం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు సంప్రదాయ దుస్తులు ధరించి బోనాలతో అమ్మవారికి నైవేద్యాలు సమర్పించారు. ఆలయ ప్రాంగణంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. అమ్మవారి దర్శనం కోసం భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు.

## బిజెపి పార్టీ మోర్చా జిల్లా అధ్యక్షులుగా నియమితులైన రజక్ పాషాను సన్మానించిన సర్పంచ్ ఎర్రం పోటీ మల్లేష్

క్రైం మిర్రర్ కుల్కచర్ల: బిజెపి పార్టీ మైనార్టీ మోర్చా జిల్లా అధ్యక్షులుగా నియమితులైన ఎండి రజాక్బాషాను ఇప్పాయిపల్లి గ్రామ సర్పంచి ఎర్రం పోటీ మల్లేష్ అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు కలిసి ఘనంగా సన్మానించారు. రజక్ పాషా పార్టీలకతీతంగా అందర్నీ కలుపుకోయే మనసున్న వ్యక్తి అని వారి సేవలను గుర్తించి బిజెపి పార్టీ జిల్లా నాయకులు మైనార్టీ మోర్చా జిల్లా అధ్యక్షులుగా నియమించినందుకు వారికి ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు ఎర్రం పోటి చంద్రయ్య, అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు ఎర్రం మల్లేష్, ఎర్రం బాలకృష్ణ, ఎర్రం చిన్న మల్లేష్, ఎర్రం నర్సింలు, ఎర్రం మైబు, అంబేద్కర్ యువజన సంఘం సలహాదారులు ఎర్రం పోటీ నర్సింలు ఎర్రం బచ్చన్న, గడ్డమీద మల్లేష్, గడ్డమీది రాములు, ఎర్రం.సాయిలు ఎర్రం వెంకటయ్య, ఎర్రం అంజిలయ్య, ఎర్రం యాదయ్య, యువ నాయకులు గుండుమల్ల విశ్వనాథం, కొత్తపల్లి వెంకటయ్య, మంచమోని రాములు తదితరులు పాల్గొన్నారు.



# క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption

## తెలంగాణ జిల్లాలు




## మహా ధర్నాను విజయవంత చేయండి

### పిఆర్టీయు ఖమ్మం జిల్లా అధ్యక్షులు కట్టా శేఖర్ రావు



**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** 51 శాతం ఫిట్మెంట్ తో పిఆర్సి ని ప్రకటించి అమలు చేయుట కొరకు 2003 డియస్సి వారికి పాత పెన్షన విధానం అమలు చేయాలని సిపిఎస్ ను రద్దు చేయాలని కోరుతూ పిఆర్టీయు రాష్ట్ర శాఖ నిర్ణయం మేరకు సెప్టెంబర్ 1 న హైదరాబాద్ లోని ఇందిరా పార్కు వద్ద చేపట్టే మహా ధర్నా కు జిల్లా నుండి వందలాది గా తరలి రావాలని ఖమ్మం జిల్లా అధ్యక్షులు కట్టా శేఖర్ రావు కోరారు.జిల్లాలోని మండల జిల్లా మరియు రాష్ట్ర భాద్యులతో ఏర్పాటు చేసిన కార్యవర్గ సమావేశంలో మాట్లాడుతూ ప్రతీ మండలం నుండి కనీసం 30 మందికి తగ్గకుండా సెప్టెంబర్1 న ఉదయం 10 గంటల కల్లా హైదరాబాద్ లోని ఇందిరా పార్కు వద్ద ధర్నా చౌక్ కి చేరుకోవటానికి తగిన ఏర్పాట్లు చేసుకోవాలని కోరారు.జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ రంగారావు మాట్లాడుతూ రాష్ట్ర శాఖ నిర్ణయం మేరకు పురుషులు మన సంఘ జెండా రంగు అయిన బ్లూ కలర్ టీ షర్ట్ లేదా బ్లూ షర్ట్ మహిళా ఉపాధ్యాయులు బ్లూ చీర ధరించి రావాలని కోరారు.జిల్లా కార్యాలయంలో బ్లూ టీ షర్ట్స్ అందుబాటులో ఉన్నాయని తెలిపారు.అధికారంలోకి వచ్చిన వెంటనే పెండింగ్ లో ఉన్న 3 డిఏ లను ప్రకటిస్తామని చెప్పి ఇప్పుడే 6 డిఏ లను పెండింగ్ పెట్టడం శోచనీయమని అన్నారు.అధికారంలోకి వచ్చిన 6 నెలల్లో పిఆర్సి ప్రకటిస్తామని చెప్పి మూడు సంవత్సరాలు అయినా ఇంకా పిఆర్సి ప్రకటించక పోవటం అత్యంత దారుణం అని అన్నారు.కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన 57 మెమో ప్రకారం 2003 డీయస్సీ వారికి పాత పెన్షన్ విధానం అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో ఆల్ ఇండియా ఫెడరేషన్ ఆఫ్ టీచర్స్ ఆర్గనైజేషన్ జాతీయ నాయకులు చిత్తలూరి ప్రసాద్ జిల్లా అసోసియేట్ అధ్యక్షులు జి విజయ అమృత్ కుమార్ ఆర్ బ్రహ్మా రెడ్డి టి రత్న కుమార్ అన్ని మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జిల్లా రాష్ట్ర భాద్యులు సీనియర్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## శిల్పారామంలో కూచిపూడి, భరతనాట్యం



**క్రైమ్ మిర్రర్ మాదాపూర్:** మాదాపూర్ శిల్పారామంలో కూచిపూడి, భరతనాట్య ప్రదర్శనలు అలరించాయి. శృతి స్వర్ణకార, వేదప్రియ భరతనాట్యంలో జతిస్వరం, తిల్లానా ప్రదర్శించగా, పంచమవేద నాట్య నిలయం గురువు కనకదుర్గ శిష్యులు శారదవల్లి, అభిజ్ఞ బృందం బ్రహ్మాంజలి, రుక్మిణి ప్రవేశం, బాలగోపాలా తరంగం అంశాలతో మెప్పించారు.

## మేడ్చల్ అర్బన్ బీజేపీకి కొత్త సారథి..

### గిరివర్ధన్‌రెడ్డికి నాచారం నేతల శుభాకాంక్షలు

### జిల్లా అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన గిరివర్ధన్‌రెడ్డి

### పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయాలని నేతల ఆకాంక్ష

### ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం ఇవ్వాలని సూచన

తార్నాక: మేడ్చల్ అర్బన్ జిల్లాలో బీజేపీని మరింత బలోపేతం చేయడంతో పాటు ప్రజా సమస్యల పరిష్కారంలో పార్టీ మరింత క్రియాశీలకంగా పనిచేయాలని నాచారం డివిజన్ బీజేపీ నాయకులు ఆకాంక్షించారు. ఈ నేపథ్యంలో మేడ్చల్ అర్బన్ జిల్లా బీజేపీ నూతన అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన గిరివర్ధన్‌రెడ్డిని పలువురు పార్టీ నేతలు మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు.జిల్లా అధ్యక్షుడిగా కొత్త బాధ్యతలు చేపట్టిన గిరివర్ధన్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన నేతలు.. పార్టీని అన్ని వర్గాలకు మరింత చేరువ చేసేలా కార్యక్రమాలను విస్తృతం చేయాలని కోరారు. క్షేత్రస్థాయిలో కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ పార్టీని బలోపేతం చేయడంతో పాటు ప్రజల సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేయాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా మేడ్చల్ అర్బన్ జిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షుడు రాగిరి మోహన్‌రెడ్డి, రాష్ట్ర యువ మోర్చా మాజీ సభ్యుడు అభిషేక్ గౌడ్, నాచారం డివిజన్ ఉపాధ్యక్షుడు వీర ప్రతాప్‌రెడ్డి, డివిజన్ కార్యదర్శి ఆనంద్‌కుమార్, నవీన్, బాలకృష్ణ తదితరులు గిరివర్ధన్‌రెడ్డిని కలిసి శుభాకాంక్షలు తెలిపారు. నూతన జిల్లా అధ్యక్షుడి నాయకత్వంలో మేడ్చల్ అర్బన్ జిల్లాలో బీజేపీ మరింత బలపడుతుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యకర్తలతో సమన్వయంతో ముందుకు సాగుతూ పార్టీ లక్ష్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు.

# బిజెపికి ఛాన్స్.. కానీ!





(మొదటి పేజీ తరువాయి)


పైగా ఓటు బ్యాంకు సాధించడం ద్వారా తెలంగాణ ప్రజల ఆదరణను నిరూపించుకుంది. ఇప్పుడు మరింత బలపడినట్లుగా సర్వేలు చూపిస్తున్నాయి. ఈ అనుకూల వాతావరణాన్ని క్షేత్రస్థాయి ఓట్లుగా, శాశ్వత రాజకీయ బలంగా మార్చుకోవడంలో మాత్రం బిజెపి నేతలు వెనుకబడుతున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి.

**బండి సంజయ్ దూకుడు..**

రాష్ట్రంలో బిజెపి బలపడుతుంది సరే. కానీ ఆ పార్టీకి సరైన స్థితిలో నడిపించే నాయకుడు ఎవరు అనేది ఇప్పుడు ప్రశ్న. తెలంగాణ బిజెపి ఎదుర్కొంటున్న అతిపెద్ద లోపం కూడా అదే. బలమైన, దూకుడు కలిగిన నాయకత్వం కరువైంది. బండి సంజయ్ అధ్యక్షుడిగా ఉన్న సమయంలో కనిపించిన దూకుడు, ఆయనకు ఉన్న మాస్ ఇమేజ్ ఇప్పుడు అధ్యక్షుడిలో కనిపించడం లేదు. పైగా పార్టీలో అంతర్గత కుమ్ములాటలు, ముఠా తత్వాలు క్షేత్రస్థాయి కార్యకర్తలను గందరగోళంలోకి నడుస్తున్నాయి. రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని ప్రజాక్షేత్రంలో గట్టిగా ప్రశ్నించడంలోనూ, విపక్షపాత్రను సమర్థవంతంగా పోషించడంలోనూ బిజెపి ఆశించిన స్థాయిలో ప్రభావం చూపలేకపోతోంది.

**గులాబీ పార్టీ పట్ల మెతక వైఖరి..**

మరోవైపు గులాబీ పార్టీ పట్ల బిజెపి అనుసరిస్తున్న మెతక వైఖరి ఆ పార్టీ పట్ల అనుమానాలను పెంచుతుంది. ఆ పార్టీ పట్ల సానుభూతి ధోరణి బిజెపికి నష్టం చేకూరుస్తోంది. గులాబీ పార్టీ బలహీనపడిన సమయంలో ప్రధాన ప్రతిపక్ష స్థానాన్ని భక్తి చేయాల్సిన బిజెపి.. ఇంకా తడబాటుతోనే ఉంది. తెలంగాణ సెంటిమెంట్, గులాబీ పార్టీకి ఉన్న సాంప్రదాయ ప్రజాదారణను, ఆ పార్టీ క్యాడర్ను తన వైపు తిప్పుకునే క్రమబద్ధమైన వ్యూహం బిజెపి వద్ద లోపించింది. కేవలం గులాబీ పార్టీ పతనాన్ని చూస్తూ ఊరుకుంటే ఆ లాభం తిరిగి కాంగ్రెస్కే వెళుతుందనే విషయాన్ని కమలం నేతలు గుర్తించడం లేదు. వచ్చే రెండేళ్లలో గులాబీ పార్టీ ఓటు బ్యాంకును తమ వైపు తిప్పుకునేలా గట్టి వ్యూహం అమలు చేస్తే.. 2028 నాటికి విజయం ముంగిట బిజెపి నిలబడడం ఖాయం.

**రెండు పార్టీల మధ్య..**

ప్రస్తుతం బిజెపి బలపడడం కూడా అంత ఈజీ కాదు. ఎందుకంటే జాతీయస్థాయిలో క్రమేపి స్వల్ప మార్పు కనిపిస్తోంది. కాంగ్రెస్ పార్టీ పుంజుకున్నట్టు స్పష్టమవుతోంది. దాని తీవ్రతలో వేగవంతంగా మార్పు వస్తే మాత్రం.. తెలంగాణలో అధికార కాంగ్రెస్ పార్టీకి ఊపిరి పోసినట్టే. జాతీయస్థాయిలో కాంగ్రెస్ పార్టీ గ్రాఫ్ పెరిగితే దాని ప్రభావం తెలంగాణ పై పడుతుంది. ఆపై బలమైన సంక్షేమ ముద్ర వేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. గులాబీ పార్టీ తిరిగి పుంజుకుని తన ఉనికి కాపాడుకోవడానికి శ్రమిస్తోంది. ఇటువంటి సమయంలో సర్వేల్లో బిజెపికి అనుకూల ఫలితాలు రావడం గొప్ప విషయం. ఈ సువర్ణ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటే తెలంగాణలో అధికారంలోకి రావాలన్న బిజెపి ఆకాంక్ష మరి ఎంతో దూరంలో లేదు.

# పుంగనూరుపై టిడిపి ఫోకస్!

**క్రైమ్ మిర్రర్, ఏపీ బ్యూరో:** తెలుగుదేశం పార్టీ పుంగనూరు పై ఫోకస్ పెట్టిందా? వచ్చే ఎన్నికల్లో పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని ఓడించాలని భావిస్తోందా? ఇప్పటినుంచి గట్టి ప్రయత్నాలు మొదలుపెట్టిందా? అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. పుంగనూరు నియోజకవర్గ బాధ్యతల నుంచి చల్లా రామచంద్రారెడ్డిని తప్పించింది. నూతన ఇన్చార్జిగా మధుసూదన్ నాయుడును నియమించింది. ఈ మేరకు టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్ అధికారిక ప్రకటన జారీ చేశారు. వైయస్సార్సీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి పెద్ది రామచంద్రారెడ్డి కి కంచుకోటగా ఉన్న పుంగనూరులో చల్లా బాబు సుదీర్ఘకాలంగా పోరాటం చేసినప్పటికీ.. ఇటీవల చోటు చేసుకున్న పరిణామాలు ఈ మార్పునకు దారి తీసాయి.

**సుదీర్ఘ రాజకీయ అనుభవం..**

పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కి సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉంది. చాలా రోజులుగా ఆయన పుంగనూరు నుంచి ప్రాతినిధ్యం వహిస్తూ వచ్చారు. ఉమ్మడి చిత్తూరు జిల్లాలో చంద్రబాబుతో విభేదిస్తూ వచ్చారు. ఈ క్రమంలో గత ఎన్నికల్లో వైసీపీ గెలిచేసరికి పెద్దిరెడ్డి హవా పెరిగింది. రాయలసీమ రాజకీయాలను శాసించే స్థాయికి చేరారు. చివరకు కుప్పంలో చంద్రబాబును సైతం ఓడించాలని గట్టి ప్రయత్నం చేశారు. కానీ ఆ ప్రయత్నాలన్నీ విఫలమయ్యాయి. అందుకే ఈసారి పుంగనూరులో పట్టు బిగించాలని చంద్రబాబు భావిస్తున్నారు. గట్టి నాయకత్వాన్ని రంగంలోకి దించాలని చూస్తున్నారు. వైసిపి ప్రభుత్వ హయాంలో పెద్దిరెడ్డిని తట్టుకొని నిలబడ్డారు చల్లా రామచంద్రారెడ్డి. అయితే ఆయన వైఖరి పై సొంత పార్టీలోనే వ్యతిరేకత ఉంది. కొన్ని రకాల ఆరోపణలు కూడా వచ్చాయి. ప్రత్యర్థి వర్గాలు అధిష్టానానికి ఫిర్యాదులు చేయడంతో నియోజకవర్గంలో పార్టీ గ్రాఫ్ పడిపోయింది. ఈ క్రమంలోనే టీడీపీ హై కమాండ్ గుర్తించి అక్కడ నాయకత్వాన్ని మార్చింది.

**క్రమశిక్షణ ఉల్లంఘన..**

స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహాల్లో భాగంగా తిరుపతి హోటల్లో నిర్వహించిన సమన్వయ కమిటీ సమావేశంలో టిడిపిలోని రెండు వర్గాలు ఘర్షణకు దిగాయి. చల్లా బాబు వర్గీయులు, మధుసూదన్ నాయుడు మద్దతుదారుల మధ్య తీవ్ర ఘర్షణ, భౌతిక దాడుల వరకు వెళ్లడంతో సమావేశం రద్దయింది. పార్టీ క్రమశిక్షణను ఉల్లంఘించేలా జరిగిన ఈ సంఘటనను తీవ్రంగా పరిగణించారు సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్. నియోజకవర్గంలో పార్టీని బలోపేతం చేసేందుకు పాత నాయకత్వాన్ని పక్కనపెట్టి కొత్త రక్తాన్ని తీసుకురావాలని నిర్ణయించారు. నూతన ఇంచార్జ్ గా మధుసూదన్ నాయుడును నియమించారు.

## కారుమంచి శ్రీనివాస్ సేవలు సమాజానికి ఎంత విలువైనవి

### టిజిఓ రాష్ట్ర అధ్యక్షులు టీజీఈ జెఎసి సెక్రటరీ జనరల్ ఏలూరి శ్రీనివాసరావు

**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో :** ఖమ్మం కలెక్టరేట్ ఐడిఓసి కార్యాలయ సముదాయంలో ఘనంగా కారుమంచి శ్రీనివాస్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ఐడిఓసి కలెక్టరేట్ నందు ఘనంగా నిర్వహించారు.రెవెన్యూ సర్వీస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు తంబూరి సునీల్ రెడ్డి అధ్యక్షతన జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్ టిజిఓ రాష్ట్ర అధ్యక్షులు టీజీఈ జెఏసి సెక్రటరీ జనరల్ ఏలూరి శ్రీనివాసరావు హాజరయ్యారు. ఈ కార్యక్రమ విశిష్ట అతిథిగా అడిషనల్ కలెక్టర్ ఫర్ రెవిన్యూ శ్రీనివాస్ రెడ్డి హాజరయ్యారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఏలూరి శ్రీనివాసరావు మాట్లాడుతూ రెవెన్యూ డిపార్ట్మెంట్లో వివిధ హోదాలలో పనిచేస్తూ మూడు దశాబ్దాల సర్వీసెస్ ని పూర్తి చేసుకున్నారని పనిచేసిన ప్రతి దగ్గర ప్రజల మన్నలను పొందుతూ అత్యంత సౌమ్యంతో వివాదరహితుడిగా అనేక అభివృద్ధి కార్యక్రమాలలో ప్రజలకు సేవ చేసే అవకాశం లభించినందుకు తమ ఉద్యోగ విరమణ అత్యంత సంతృప్తితో పొందుతున్నారని వివరించారు నేలకొండపల్లి మండలం ముజ్జిగూడెం గ్రామానికి చెందిన శ్రీ శ్రీనివాస రావు తాసిల్దార్ గా పని చేస్తూ అనేకమంది కలెక్టర్లు ప్రశంసలు పొందారని వివరించారు వారి సున్నితమైన తత్వాన్ని సమస్య పరిష్కార తత్వాన్ని గ్రహించి కలెక్టరేట్లో అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ఇచ్చిన





బాధ్యతలను ఎంతో చాకచక్యంగా నిర్వహించారని వివరించారు ఉద్యోగులకు అధికారులకు ఉద్యోగ సంఘ నాయకులకు సామాన్య ప్రజానీకానికి నిత్యం అందుబాటులో ఉంటూ కలెక్టరేట్ పరిపాలన నిర్వహణను నిర్వహించారని తెలియజేశారు వారి ఉద్యోగ విరమణ అనంతరం భావి జీవితం ఆనందంగా ఆరోగ్యంగా కుటుంబ సభ్యులతో గడపాలని వారి సేవలను అవసరమైన మేరకు వివిధ సందర్భాలలో అంది ఇవ్వాలని వివరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కొంగర వెంకటేశ్వరరావు కార్యదర్శి మోదుగు వేలాద్రి ఎస్టీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు దేవరకొండ సైదులు టీజీవో ఖమ్మం జిల్లా మాజీ అధ్యక్షులు కస్తాల సత్యనారాయణ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొండపల్లి శేష ప్రసాద్ తహసిల్దార్లు సైదులు కృష్ణ ప్రసాద్ దొడ్డ పుల్లయ్య రాంబాబు ప్రసాద్టీఎన్జీవో జిల్లా ట్రెజరర్ వెంకన్న తెలంగాణ నాలుగో తరగతి జిల్లా అధ్యక్షులు బిక్కు నాయక్ కార్యదర్శి కాంపాటి రమణ జిపిఓ రాష్ట్ర సంఘ బాధ్యులు షేక్ నాగుల్ మీరా జిల్లా అధ్యక్షులు మన్నె గురుమూర్తి రిటైర్డ్ రెవెన్యూ సిబ్బంది రెవెన్యూ సంఘ నాయకులు ఐ డి ఓ సి కార్యాలయ సిబ్బంది గెజిటెడ్ అధికారులు ఉద్యోగులు పెద్ద ఎత్తున పాల్గొని ఘన సన్మానం తో సత్కరించారు.

## ఎవరి రాజకీయ స్వార్థ ప్రయోజనాల కోసం పట్టణ బంద్

### కాంగ్రెస్ నాయకులు రావెళ్ళ కృష్ణారావు

**కోదాడ ఆగస్టు 30 క్రైమ్ మిర్రర్:** కోదాడ :ఎవరి ప్రయోజనాల కోసం ఈ పట్టణ బంద్ ప్రజలందరికీ తెలుసని కోదాడ పట్టణ కాంగ్రెస్ నాయకుడు రావెళ్ళ కృష్ణారావు అన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రశాంతంగా సాగిపోతున్న పట్టణ జీవనాన్ని అశాంతికి గురిచేస్తూ, ఎవరి రాజకీయ స్వార్థ ప్రయోజనాల కోసం ఈ బంద్ పిలుపునిచ్చారనే ప్రశ్నలు సర్వత్రా వ్యక్తమవుతున్నాయని, ఉదయం లేచింది మొదలు ఎవరి పనుల్లో వారు నిమగ్నమయ్యే సామాన్య, మధ్యతరగతి ప్రజలను, రెక్కాడితే గానీ డొక్కాడని చిరు వ్యాపారులను ఈ బంద్ తీవ్ర ఇబ్బందులకు గురిచేసిందన్నారు.రోజువారీ సంపాదనపై ఆధారపడే కుటుంబాలు వ్యాపారాలు లేక ఆర్థికంగా నష్టపోయాయని, ఒకవైపు కోదాడ ఎమ్మెల్యే వందల కోట్ల రూపాయల నిధులతో నియోజకవర్గాన్ని శరవేగంగా



అభివృద్ధి పథంలో నడిపిస్తూ, ప్రజల సంక్షేమమే ధ్యేయంగా నిజాయితీగా పనిచేస్తుంటే.,మరొకవైపు ఈ అభివృద్ధిని ఓర్వలేకనే బంద్ పేరిట రాజకీయం చేస్తున్నారనే పట్టణ ప్రజలకు తెలుసని, గత బిఆర్ఎస్ హయాంలో ప్రతి పదవికి, పోస్టింగ్ కి ఎంతెంత వసూలు చేసినావో నియోజకవర్గ ప్రజలందరికీ తెలుసు అని రావెళ్ల కృష్ణారావు అన్నారు.గ్రామ పంచాయతీ సర్పంచ్‌లు, మున్సిపల్ పాలకవర్గం ఎలాంటి నియంతృత్వం,ఒత్తిళ్లు లేకుండా స్వేచ్ఛగా స్వతంత్రంగా తమ విధులను నిర్వర్తిస్తూ ప్రజాసేవలో నిమగ్నమై ఉన్నారు.ఇలాంటి ప్రశాంత వాతావరణంలో,వేగంగా అభివృద్ధి చెందుతున్న కోదాడలో బంద్ నిర్వహించి సాధారణ ప్రజలను, చిరు వ్యాపారులను విసిగించడం ఏ రకమైన రాజకీయమని ప్రజలు ప్రశ్నిస్తున్నారని రావెళ్ల అన్నారు.స్వార్థ ప్రయోజనాల కోసం ప్రజల రవాణాను, రోజువారీ పనులను అడ్డుకోవడం సరికాదని హితవు పలికారు.


Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. APTEL/2012/45151.